

8వ పేజీలో...

## ప్రజావాణిలో సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 25, జులై 2023 16 పేజీలు



# ఎత్తుకు.. పైఎత్తు..

2వ పేజీలో...

గంజాయి స్మగ్లర్‌ల ఎత్తుగడలకు పోలీసుల పైఎత్తు

280 కిలోల రూ.56లక్షల విలువ గల గంజాయి స్వాధీనం

**భద్రాచలం క్రైం ప్రభాతవార్త:** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో పుష్పా సినిమాని మరిపించే స్థాయిలో 280 కేజీల గంజాయి తరలిస్తుండగా సోమవారం స్థానిక ఎస్సై మధుప్రసాద్ తన సిబ్బందితో పట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది.

భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణ ఎస్ఐ ఎస్.మధుప్రసాద్ తన పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి

9వ పేజీలో...



వివరాలు లోపలి పేజీల్లో...

# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా.. భారీ వర్షం

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. కాగా మరో మూడు రోజులు పాటు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎడతెరపి లేని వర్షాలతో జనజీవనం స్తంభించినపోయింది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు మొత్తం జలమయం అయ్యాయి.

మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు

అప్రమత్తమైన అధికారులు

పొంగి ప్రవహిస్తున్న వాగులు



కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ.. కేటీఆర్

2 లో..

తెలంగాణ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన ఘనత కేటీఆర్‌ది : వక్తలు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు వేడుకలు

ఖమ్మం, ప్రభాతవార్త

గాడ్ ఫాదర్ ఆఫ్ తెలంగాణ, ఫూచర్ తెలంగాణ కేటీఆర్ అని బీఆర్ఎస్ నేతలు అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ ఆదేశాల మేరకు ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగరంలోని 53వ డివిజన్ ఫ్రీడం పార్క్ నందు బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున మొక్కలు నాటారు. ఎన్ఎస్‌పి క్యాంపులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని దాదాపు 920 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు

వినతులు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీఓ



## గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

ఐటీడీఏ పీఓ ప్రతీక్‌జైన్

ప్రజల నుంచి సమస్యలపై అర్జీల స్వీకరణ

# గ్రీవెన్స్‌డే

## వినతులకు అధిక ప్రాధాన్యత

సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోండి

అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు



9వ పేజీలో...

ఆందోళన చేస్తున్న దృశ్యం



## మణిపూర్ అల్లర్లకు కారకులైన వారికి కఠినంగా శిక్షించాలి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు

బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు

# ఎత్తుకు.. పైఎత్తు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఫారెస్టు చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా, భద్రాచలం రోడ్ వైపు నుండి సారపాక వైపుగా వస్తున్న మహీంద్రా బొలెరో ఏపీ 11 డబ్ల్యూ 7863 వాహనంలో హైదరాబాద్‌కు చెందిన డ్రైవరు మహమ్మద్ జాఫర్ ఖాన్, కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా కు చెందిన మహమ్మద్ అజాజ్ అహ్మద్, ఫిరోజ్ ఖాన్ వ్యక్తులు అనుమానస్పదంగా వాహనంలో కనిపించగా ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నుండి పొంతన లేని సమాధానం రావడంతో వాహనాన్ని అదుపులోకి తీసుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనం వెనుక భాగాన ఉన్న ట్రాక్‌లో సీక్రెట్ ఛాంబర్‌ను ఏర్పాటు చేసి అందులో ప్రభుత్వ నిషేదిత గంజాయి 140 ప్యాకెట్లు ఒక్కొక్కటి 2 కిలోల చొప్పున మొత్తం 280 కిలోలు ఉండటాన్ని గమనించారు. కర్ణాటక, బీహార్‌కు చెందిన గంజాయి వ్యాపారులు అయిన ఎస్‌కే.నదీం, రమేష్‌ల యొక్క ప్రోద్బలంతో హైదరాబాదుకు చెందిన ఎండీ.జహంగీర్ కురేషి, ఎండీ.మాసి ఉద్దీన్‌ల యొక్క మహింద్ర బొలెరో వాహనంను వేసుకొని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కలిమెల వద్దకు వెళ్లి గంజాయి వ్యాపారి అయిన గుండు అనే వ్యక్తి గంజాయిని కొనుగోలు చేసి, భద్రాచలం మీదుగా హైదరాబాదుకు వెళ్తున్నట్లు విచారణలో తేలిందని సీఐ నాగరాజురెడ్డి తెలియజేశారు. ఈ క్రమంలోనే భద్రాచలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద పట్టుబడారని పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.56 లక్షలు ఉంటుంది. వారి వద్ద నుండి 3 మొబైల్ ఫోనులు సీజ్ చేయడం జరిగిందని వివరించారు.

నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేయడానికి అనేక మార్గాలను స్మగ్లర్లు ఎంచుకుంటున్నారని, ఈ రోజు పట్టుబడిన వ్యక్తులు పుష్ప సినిమాను మరిపించే విధంగా వాహనానికి సీక్రెట్ ఛాంబర్‌ను ఏర్పాటు చేసుకుని ఎటువంటి అనుమానం రాకుండా తరలించడం ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు.

ఇట్టి వాహనాన్ని, వ్యక్తులను అదుపులోకి తీసుకుని నిషేధిత గంజాయిని 280 కేజీలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగిందని టౌన్ సిఐ నాగరాజు తెలిపారు.

# ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ కేటీఆర్

**(మొదటి పేజీ తరువాయి..)**

పంపిణీ చేశారు. అనంతరం పువ్వాడ క్యాంపు కార్యాలయంలో మహిళా కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన ఘనత కేటీఆర్‌దేనని కొనియాడారు.

ఆయన ఆలోచనా విధానాలతో తెలంగాణ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతోందన్నారు. కేటీఆర్ ఔన్నత్యాన్ని, వ్యక్తిత్వం, పోరాట పటిమ, పరిపాలనా విధానం నేటి యువత, నాయకులను ఆదర్శమని తెలిపారు. అనేక విదేశీ కంపెనీలను ఆకర్షించి తెలంగాణలో పెట్టుబడులు పెట్టించి రాష్ట్ర యువతకు లక్షల ఉద్యోగాలు ఇప్పించడంలో కేటీఆర్ విజయం సాధించారన్నారు.

ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ విజయ్ కుమార్, మంత్రి పీఏ రవికిరణ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార,

కార్పొరేటర్లు దోరేపల్లి శ్వేత, కొత్తపల్లి నీరజ, మక్బూల్, దండా జ్యోతిరెడ్డి, పసుమర్తి రాంమోహన్, బుర్రి వెంకట్ కుమార్, నాయకులు మందడపు మనోహర్, కన్నం ప్రసన్న కృష్ణ, పాల్వంచ కృష్ణ, సైదారావు, దాదే సతీష్, పాలకపాటి శేషగిరిరావు, కంచర్ల దయాకర్, షకీన, తన్నీరు శోభారాణి, రమాదేవి, రవినాయక్, ఏచు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం స్కీంలు రైతులకు వివరించాలి

## జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గౌస్ హైదర్



**ములుగు, జూలై 24, ప్రభాతవార్త :**
ఆయిల్ ఫాం, హార్టికల్చర్ స్కీంల గురించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గౌస్ హైదర్ అన్నారు. జిల్లా హార్టికల్చర్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు ఆయిల్ ఫాం సాగు చేయడం ఎంతో లాభదాయకమని ఆయన తెలిపారు. అలాగే హార్టికల్చర్ సాగుపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈరోడ్డు మీదుగా వెళ్ళేదెలా?

**మంగపేట జూలై24, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఎక్కడ చూసినా గుంతలే దర్శన మిస్తున్నాయి గత కలెక్టర్ నిధుల నుండి రోడ్ల మరమ్మత్తుల కోసం డబ్బులు కెటాయించగా కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా నాశిరకంగా పనులు చేసి డబ్బులు తీసుకున్నారు. ఆపైన ఇసుక లారీలు నిత్యం మండలం నుండి వందలాధి ఇసుక లారీలు వరంగల్, హైద్రాబాద్‌కు ఓవర్‌లోడ్‌తో తరలుతున్నాయి. దీనితో రోడ్డులు ఎక్కడిక్కడ గుతలు పడి అధ్వన్నంగా మారాయి. ఈరోడ్డు మీదుగా వాహనాలు వెళ్ళాలంటే వాహనదారులు బయపడుతున్నారు. నిత్యం ప్రమాధాలకు గురవుతున్నారు. వర్షాకాలం మొదలుకాగానే రహదారులు మరమ్మత్తుల పేరుతో సంబందిత కాంట్రాక్టర్ ప్రధాన రహదారులను నాశిరకం పనులు చేయడంతో మండల ప్రజలకు శాపంగా మారింది. కమలాపురంలోని సబ్ స్టేషన్ నుండి జీడివాగు వరకు, కమలాపురం నుండి భోరునర్సాపురం వరకు ప్రధాన రహదారులు అధ్వన్నంగా రోడ్లు మారాయి, ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి వాహనదారులు ఎటునుండి వెళ్ళినా ఆగుతల్లో పడి గాయాల పాలవుతున్నారు. గత 4రోజుల క్రితం నూతనంగా వచ్చిన కలెక్టర్ ఇలా త్రిపాఠి కూడా ఆరోడ్డు మీదుగా మంగపేటకు వాహనంలో వచ్చిన ఆసమయంలో ఆమె కూడా చాలా ఇబ్బంది పడ్డారని సమాచారం. ఆరోడ్డు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థమవుతుంది. మంగపేటకు కమలాపురం దారి మధ్యలో ఉన్న దొంగలవొర్రె వద్ద రోడ్డు ధారుణంగా ఉంది గతంలో తన

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం

## రోడ్డు మరమ్మత్తులకు కలెక్టర్ నిధుల మంజూరు

## తూతూ మంత్రంగా మరమ్మత్తులు

## గుంతల మయంగా మంగపేట రోడ్లు

## ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

భర్తతో కలిసి విధులకు తాడ్వాయి వెళ్ళుతున్న క్రమంలో దొంగల వొర్రెవద్ద గుంటలో మోటర్ సైకిల్ పడి ఇద్దరూ కిందపడిపోయారు భార్యకు తలకు బలమైన గాయం కావడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది భర్త ప్రాణాపాయం నుండి త్రుటిలో తప్పించుకున్నాడు. కళ్ళముందే భార్య చనిపోవడంతో ఏమీ చేయలేక నిస్సాహాయస్థితిలో ఉండిపోయాడు. ఈపాపం ఎవరిది ఎంత మంది ఈవిధంగా ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు మరమ్మత్తులు చేసే సమయంలో అధికారులు లంచాలు తీసుకుని చూసీ చూడనట్లుగా వ్యవహరించడమే దీనికి కారణం. మంగపేట మండలంలోని ఇసుక లారీలు నిత్యం 4ఇసుక క్వారీల నుండి వందలాధి ఇసుక లారీలు వరంగల్, హైద్రాబాద్ వరకు ఓవర్ లోడ్‌తో వెళ్ళుతున్న ఇసుక లారీల దెబ్బకు ఏదో ఒక రకంగా ఉన్న రహదారులు సైతం గుంతల మయంగా మారుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చాలని వాహనదారుల ప్రాణాలు కాపాడాలని మండల ప్రజలు, వాహన దారులు కోరుతున్నారు.





# ప్రతి ఏటా ఇక్కడ గింతే మరీ..!

## వాహనాలు దిగబడడం ఖాయం

## దిగబడిన ఎరువుల బస్తాల లారీ



**మహాముత్తారం, జూలై 24, ప్రభాతవార్త**
మహాముత్తారం మండలకేంద్రంలోని యామన్‌పల్లి-మహాముత్తారం గ్రామాల మధ్య వాగు గత సంవత్సరం కురిసన భారీ వర్షాలకు వాగు ఆవరణలో గండి పడింది. దీంతో తాత్కలికంగా మట్టి పోయించి రవాణా సౌకర్యం కల్పించారు. మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి నీరు నిల్వ ఉండడంతో ఆదివారం పిఏసిఎస్‌కు సంబంధించిన ఎరువుల బస్తాల లారీ దిగబడింది. దీంతో రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో చేసేదేమీ లేక డిసిఎంలో గల సరుకును వేరొక డిసిఎంలోకి దిగుమతి చేసుకోవడంతో వాహనాల రవాణా సుఖాంతం ఏర్పడింది. ఏది ఏమైనా ప్రతి ఏటా ఇలాంటి సమస్యే ఉత్పన్నమవుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. తాత్కలికంగా కాకుండా శాశ్వత మరమ్మతులు నాణ్యతతో కూడిన పనులను చేపట్టి మండల ప్రజలకు ఇలాంటి కష్టాలు లేకుండా చూడాలని కోరుతున్నారు.

# సింహాచలంలో కేటీఆర్ పేరుతో ప్రత్యేక పూజలు

**కమలాపూర్ జూలై24 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా సింహాచలంలో బిఆర్ఎస్ హుజురాబాద్ నేతలు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హుజురాబాద్ బిఆర్ఎస్ సీనియర్ నేతలు తక్కళ్లపెల్లి సత్యనారాయణ రావు, పింగళి ప్రదీప్ రెడ్డిలు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడు, బంగారు తెలంగాణ అభివృద్ధిలో అలుపేరగని పోరాట యోధుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత, నిత్యం ప్రజల్లో మమేక మౌతున్న తెలంగాణ రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా విశాఖపట్నంలోని శ్రీ వరలక్ష్మి సింహాచలం అయంలో కేటీఆర్ పేరు మీద అర్చున, హోమం చేయించామన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పదవి పొందాలని కోరారు. బిఆర్ఎస్ హుజురాబాద్ నాయకులు ఆలేటి శ్రీరామ్, వంగ అశోక్, నూనే అఖిల్, మాట్ట రాజ్ కుమార్, ఇనగల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యంషాపు యాజమాన్యం నిబంధనలు పాటించాలి

## హద్దులు మీరితే చట్టపరమైన చర్యలు

## సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ బారి

**వరంగల్ క్రైం జూలై24 ప్రభాతవార్త:**
నగరంలోని మద్యం దుకాణాలు నిబందనలు పాటిస్తూ నిర్వహించు కోవాలని సెంట్రలో జోన్ డీసీపీ ఎం.ఎ బారి అన్నారు. సోమవారం సెంట్రల్ జోన్ మద్యం దుకాణం వ్యాపారస్తులతో కమీషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ మద్యం దుకాణాల పరిసురాల్లో ఎవరు మద్యం సేవించకుండా తగు జాగ్రత్త తీసుకోవాల్సిన భాద్యత దుకాణం యాజమాన్యంపై వుందని, మద్యం కోనుగోలు చేసేందుగా పార్కింగ్ చేయించేదుకు ప్రత్యేక వ్యక్తులను నియమించుకో వాలని సూంచించారు. వినయోగ దారులతో ఏదైగా గొడవ జరిగితే వారిపై మద్యం దుకాణం యజమని కానీ సిబ్బంది వినియోగదారులపై చేయి వేసుకోవద్దని, ఏదైనా సమస్య వుంటే తక్షణమే డయల్ 100ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో ఏసీపీలు కిషన్, కిరణ్ కుమార్, డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్లు ముస్కు శ్రీనివాస్, డి.మల్లేశం పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏల పాలాభిషేకం




కామేపల్లి, జూలై 24 ప్రభాతవార్త : కామేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మానుకొండ సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి బదావత్ సురేష్ సారథ్యంలో సోమవారం పాలాభిషేకం చేశారు. వీఆర్ఏలకు పే స్కేలు అమలు పరుస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేస్తూ జీవో కాపీని జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆనందోత్సాహంతో పాలాభిషేకం చేసి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమను ఆదుకున్నందుకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను కూడా సంఘం ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు మానుకొండ సంపత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బదావత్ సురేష్, సంఘ ప్రతినిధులు కన్నమాల శ్రీనివాస్, మోసం రవి, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, షాహిదా, బావుసింగ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐటీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



కామేపల్లి, జూలై 24 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పండితాపురంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేశారు. అనంతరం వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. రామాలయం ఆవరణలో మొక్కలు కూడా నాటారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, ఎంపీపీ బానోత్ సునీత రాందాస్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ఎల్లమద్ది అప్పారావు, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి రాజునాయక్, కొమ్మినేపల్లి సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, ఉప సర్పంచులు కొమ్మినేని శ్రీనివాసరావు, బత్తుల పుల్లయ్య, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు మూడు కృష్ణప్రసాద్ నాయక్, వడియాల కృష్ణారెడ్డి, సోషల్ మీడియా మండల అధికార ప్రతినిధి గుండ్ల రవిబాబు, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గండమాల చందర్‌రావు, కన్నమాల రాంబాబు, అజ్మీర రాందాస్‌నాయక్, ధనియాకుల మాధవరావు, ఐతనబోయిన విఠల్‌రావు, ఆడెపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసిన ప్రజాప్రతినిధులు



నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త: గువ్వలగూడెం గ్రామం లోని డబుల్ బెడ్‌రూమ్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి పేదలకు అందచేయాలని కోరుతూ నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ నాయకత్వంలో గ్రామంకు చెందిన ప్రజాప్రతినిధులు సోమవారం గ్రీవెన్‌సెల్ కార్యక్రమంలో జిల్లా కలక్టర్‌ను కల్సి వినతిపత్రంను అందచేసారు. దీంతో స్పందించిన జిల్లా కలక్టర్ గువ్వలగూడెంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆర్ అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి మెంబర్ వంగూరి ఉష, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్‌లు పాలడుగు రామయ్య, షేక్.ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా సతీష్ బాధ్యతలు స్వీకారం



నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త: ఎస్సైగా బొల్లగాని సతీష్ సోమవారం రాత్రి ఇక్కడి పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్న జి.స్రవంతి సత్తుపల్లి పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఖమ్మం కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై బొల్లగాని సతీష్‌ను ఇక్కడి

# ఇన్‌చార్జీ మాణిక్‌రావు థాకరేని కలిసిన పవీణ్‌నాయక్



కామేపల్లి, జూలై 24 ప్రభాతవార్త: కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్‌గాంధీభవన్‌లో సోమవారం ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జీ మాణిక్‌రావు థాకరేని మర్యాదపూర్వకంగా కలిసి ఇల్లందు ఎస్టీ నియోజకవర్గంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను, అదే విధంగా నియోజకవర్గంలో జరుగుతున్న అసత్య ప్రచారాలను వివరించారు. ఇటీవల సోషల్ మీడియాలో అన్ని నియోజకవర్గ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను విడుదల చేసినట్లు ప్రచారం జరుగుతుందని చెప్పగా థాకరే అభ్యర్థుల జాబితా అనేది కర్ణాటక ఎన్నికల తరహాలోనే జరుగుతుందని ఇప్పటి వరకు అధికారికంగా ఏలాంటి జాబితాను విడుదల చేయలేదని ఎవ్వరు అసత్య ప్రచారాలను నమ్మొద్దని పార్టీని అంటిపెట్టుకొని కష్టపడి పనిచేస్తున్న వారికే అవకాశాలు ఉంటాయని చెప్పడం జరిగిందని వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్ తెలిపారు.

## కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కురవి, జూలై24, ప్రభాతవార్త: గత 19రోజులుగా సమస్యల పరిష్కారానికై పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారని వెంటనే వారి సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు మండల కన్వీనర్ పొతుగంటి మల్లయ్య, పంచాయతీ సంఘం మండల అధ్యక్షుడు మంజూరాలిలు అన్నారు. సోమవారం ఎంపిడివో కార్యాలయంలో నుండి గుడిసెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# ఆయిల్ బాల్స్‌తో దోమల నియంత్రణ



కామేపల్లి, జూలై 24 ప్రభాతవార్త : ఆయిల్ బాల్స్‌తో దోమలను నియంత్రించవచ్చని కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు. సోమవారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో ఆయిల్ బాల్స్‌ను తయారు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ఆయిల్ బాల్స్ వల్ల ఎంతో ప్రయోజనం ఉందన్నారు. నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం వల్ల దోమలను నివారించడంతో పాటు వృద్ధి చెందకుండా అడ్డుకోవచ్చున్నారు. అనంతరం భారీ వర్షం రావడంతో రహదారులపై నీరు నిలచి ఉండటంతో స్పందించిన సర్పంచ్ వరద నీరు నిల్వ లేకుండా కాల్వల తవ్వకాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బానోతు రవికుమార్ పాల్గొన్నారు.

# కామేపల్లి లో భారీ వర్షం

కామేపల్లి: మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా వర్షం కురిసింది. వరద నీరు భారీగా వచ్చి చేరడంతో వాగులు, వంకలు, కుంటలు నీటితో నిండి ఉధృతంగా ప్రవహి స్తు న్నాయి. సాగునీటి వనరులకు జలకల రావడంతో అన్నదాతల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. కామేపల్లి పెద్ద చెరువు నీటితో నిండి జలకళను సంతరించుకుంటుంది.


IN THE COURT OF V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT: HYDERABAD

O.S.NO. 853 OF 2019

Between :

M.VL. Narasimha Rao. ...Plaintiff

AND

Nagabandi Rambabu ...Defendant

To

Nagabandi Rambabu S/o. Ramakoteswara Rao, Aged 40 years, Occ: Business, R/o. V.Venkatayapalem Post, Khammam Urban Mandal, Khammam District-507 348. ..Defendant.

Take notice that the above said suit against you for recovery of amount of Rs. 13,76,000/- and the same is posted to 09.08.2023 for your appearance before the above said court. Hence you are hereby directed to appear before the above said court on 09.08.2023 at 10.30 AM on the above said date either in person or through an advocate duly authorized, failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//

Sd/- T.Ramchander Rao

K.Srinivas Reddy

Advocates

Flat No. 104, Jamuna Towers, Nalgonda X Roads, Malakpet, Hyderabad.

Counsel for the plaintiff.


# రెడ్యాకు కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



కురవి, జూలై24, ప్రభాతవార్త: కురవి మండలానికి రూ.11.9కోట్ల బి.టి రోడ్లకు నిధులు మంజూరు చేయించిన డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్‌కు బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్యలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండలంలోని నెరడ గ్రామంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పల్లెపల్లెకు రెడ్యానాయక్ కార్యక్రమంలో భాగంగా కురవి మండలానికి వచ్చిన ఎమ్మెల్యే వివిధ గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సిఎం కేసీఆర్‌ను కలసి బి.టి రోడ్లకు రూ.11.9కోట్లు మంజూరు చేయించారన్నారు. ఎమ్మెల్యేకు మండల ప్రజలు రుణపడి ఉంటారన్నారు. రాబోయే ఎన్నికల్లో డోర్నకల్‌లో బిజెపి జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎసన యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి, సొసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి, సర్పంచ్ గుండోజు శ్రీనివాసన, పార్టీ అధ్యక్షుడు మల్లెపాక మధు, నబీ, చొక్కయ్య, నాగరాజు, హేమంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## పేద ప్రజల పక్షాన నిలిచిన మహానాయకుడు రావులపల్లి నాగభూషణం

**-ఘనంగా రావులపల్లి నాగభూషణం 7వ వర్ధంతి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



పేద ప్రజల పక్షాన నిలబడి శ్రమ జీవుల పక్షాన నిలబడి నిరంతరం వారి కోసం పోరాటాలు చేసిన మహానాయకుడు రావులపల్లి నాగభూషణం అని పలువురు సీపీఐ నాయకులు కొనియాడారు. రావులపల్లి నాగభూషణం 7వ వర్ధంతి సందర్భంగా నర్సాపురం గ్రామంలోని ఆయన స్థూపం వద్ద నాగభూషణం కుమారులు సీపీఐ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్, రావులపల్లి రవికుమార్‌లు పలువురు సీపీఐ నాయకులు సోమవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలోని పేద వర్గాలు, ఆదివాసీల పక్షాన ఉండి నిరంతరం పోరాటాలు చేసి ఏజెన్సీలో వారి అభివృద్ధికి కృషి చేసిన మహా నాయకుడు నాగభూషనం అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రావులపల్లి నాగభూషణం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, మందపాటి సుధాకర్‌రెడ్డి, రావులపల్లి పృద్వి, చంచల కృష్ణ, మయుద్దీన్, నాగభూషణం మనువరాలు రావులపల్లి సింధు, స్వర్ణ, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

**-11మంది జూదరులపై కేసు నమోదు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామశివారులో పేకాట స్థావరంపై దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు పోలీసు సిబ్బంది సోమవారం దాడి చేశారు. సీతారాంపురం గ్రామశివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దుమ్ముగూడెం పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. పోలీసులను చూడగానే పేకాట ఆడుతున్న 11 మంది వ్యక్తులు పారిపోతుండగా పోలీసులు వారిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.2,460ల నగదును, నాలుగు మోటారు సైకిళ్ళను, 104 పేక ముక్కలను,మోటారు సైకిల్‌ను, వ్యక్తులు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. దుమ్ముగూడెం ఎస్సై నర్సి రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు సోమవారం సారపాక గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, బూర్గంపహాడ్ మండల కార్యనిర్వహణ అధ్యక్షులు జలగం జగదీష్, బూర్గంపహాడ్ మండల సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, సారపాక పట్టణ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మి చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తలసేమియా సికెల్ సెల్ అనీమియా భవన నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా**

**-జిల్లా కలెక్టర్ ఆదేశానికి కృతజ్ఞతలు తెలిపిన ఐఆర్‌సీఎస్**

*భద్రాచలం ప్రభాతవార్త:*

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో తలసీమియా సికెల్ సెల్ అనీమియా పుట్టుకతో వచ్చు రక్త హీనత వ్యాధి ఎక్కువగా ఉన్నదని, వాటిని నివారణ మరియు చికిత్స కొరకు 20 పడకలతో వార్డు, ప్రయోగశాల పరికరాలు సమకూర్చి గిరిజన సంక్షేమం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రతిపాదనలు గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్‌కి పంపించగా



సానుకూలంగా స్పందించి 30.3.2023న రూ.20 లక్షలు మంజూరు చేయగా, భవనం అసంపూర్తిగా నిర్మించడంతో భవనం పూర్తి స్థాయిలో నిర్మానించుటకు గవర్నర్ మే నెలలో రూ.26లక్షలు మంజూరు చేశారు. ఈ భవనం వెంటనే నిర్మించి తగు చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఐఎఎస్‌ను ఐఆర్‌సీఎస్ భద్రాద్రి కొత్తగూడెం కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ వెంటనే సానుకూలంగా స్పందించి, ఈ భావనం పూర్తిస్థాయిలో నిర్మించుటకు, తగు చర్యలు వెంటనే చేపడతామని హామీ ఇవ్వగా వారికి ఐఆర్‌సీఎస్ బృందం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు జిల్లా కోఆర్డినేటర్, వై.సూర్యనారాయణ, జీ.రాజారెడ్డి, వేముల కామేశ్వర రావు, టీ.సిద్ధులు, డాక్టర్ భానుప్రసాద్, రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ప్రభుత్వం ద్వారా అందే పథకాలను అందేలా చర్యలు తీసుకోవాలి

**-ఐటిడిఏ పీవో పత్రిక్‌జైన్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ఐటీడీఏ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో గౌతమ్‌పోట్రు అన్నారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల మస్యలు, గురుకుల పాఠశాలలో ప్రవేశాలు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి స్వయం ఉపాధి పథకాల కొరకు, గిరిజన గ్రామాలలోని పంట భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక వెసులుబాటు కొరకు, వ్యవసాయానికి సంబంధించి రైతు బంధు రుణాల కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని, అర్హులైన ప్రతి గిరిజనులకు తప్పనిసరిగా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్), డిడి ట్రైబల్ వెల్ఫేర్, గురుకులం ఆర్సిఓ ఇంచార్జ్ డేవిడ్‌రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఎంజిసిసి విజయ్‌కుమార్, ఏవో భీమ్, ఏడిఏ భాస్కర్, ఎస్ఓ పాషా, ఎసీఎంఓ రమణయ్య, మేనేజర్ ఆదినారాయణ, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏటీడీఓ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ, వివిధ శాఖలకు చెందిన పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల ద్వారానే రావులపల్లి నాగభూషనంకు ఘనమైన నివాళి

**-సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



సిపిఐ సీనియర్ నాయకులు రావులపల్లి నాగభూషణం ఏడవ వర్ధంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలోని సిపిఐ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ఉద్యమాల ద్వారానే నాగభూషణంకు ఘనమైన నివాళులర్పించాలని అన్నారు. చివరి వరకు ప్రజల కోసం ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి నాగభూషణం అని అన్నారు. రాబోయే తరంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు మురాల డానియల్ ప్రదీప్, సిపిఐ నాయకులు కొంగూరి రాము, తాటి పసికుమారి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీకు సరఫరా చేసే వస్తువులకై ఏజెన్సీ టెండర్‌ల ప్రక్రియ పూర్తి

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

*భద్రాచలం ప్రభాతవార్త:*



చర్ల మండలంలోని 36 అంగన్వాడీ స్కూల్‌లలో డిజిటల్ పరికరాలు, ఆట వస్తువులు సమకూర్చుటకు అర్హులైన ఏజెన్సీ టెండర్ల ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం ఐటీడీఏ సమావేశం మందిరంలో చర్ల మండలంలోని 36 అంగన్వాడీ స్కూలును డిజిటల్ అంగన్వాడీ ఆట వస్తువులు సరఫరా చేయుటకు నిర్వహించిన టెండర్ ప్రక్రియను ఏజెన్సీ దారుల యజమానుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలలోని ముఖ్యంగా చర్ల మండలంఒలని మారుమూల అంగన్వాడీ సెంటర్లను డిజిటల్ అంగన్వాడీ సెంటర్లుగా ఆధునికరించుటకు డిజిటల్ పరికరాలు ఆట వస్తువులు సరఫరా చేయడానికి టెండర్లలో తక్కువ రేటు కోడ్ చేసిన వారికి ఈ యొక్క పరికరాలు, ఆట వస్తువులు సరఫరా చేయుటకు కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదం తెలిపినట్లు, త్వరలో ఈ యొక్క పరికరాలు 36 అంగన్వాడీ సెంటర్లకు సరఫరా చేసి అంగనావ్డఈ పాఠశాలలను ఆధునికరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో భీమ్, ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏసీఎంఓ రమణయ్య, చర్ల సిడిపిఓ చైతన్య, ఏజెన్సీ యజమానులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో విస్తృతంగా పర్యటించిన పొదెం వీరయ్య

*చర్ల ప్రభాతవార్త:*



చర్ల మండలం బిఎస్ రామయ్య నగర్, గొల్లగూడెం గ్రామాలలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య విస్తృతంగా పర్యటించారు. ఆ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీపై ఆకర్షితులైన సుమారు 80 కుటుంబాల వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని గిరిజన గిరిజనేతరుల ఆశలన్నిటినీ నెరవేరుస్తుందని ఈ సందర్భంగా పొదెం వీరయ్య అన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులుతో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ భాస్కర్‌రెడ్డి, బండారు రామకృష్ణ, ఎంపీపీ గీదా కోదండరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్' సంఘటనల బాధ్యులను కఠినంగా శిక్షించాలి



మధిర,జూలై24ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక అమానవీయ సంఘటనలకు బాధ్యులను గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ సోమవారం మధిరలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన, ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ఆర్‌వి కాంప్లెక్స్ ప్రాంతంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు బెజవాడరవిబాబు,సిపిఎం అనుబంధ రైతుసంఘం జిల్లా నాయకుడు శీలంనర్సింహారావులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యదేశంలో ప్రజలకు స్వేచ్ఛలేకుండా మణిపూర్‌రాష్ట్రంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టి అమానవీయ సంఘటనలతో దేశప్రజలు సిగ్గుపడేవిధంగా జరుగుతున్న దుస్సంఘటనలకు బాద్యులను గుర్తించడంలో కేంద్రప్రభుత్వం, ఆరాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమైనదన్నారు. 75రోజులుగా హింసాత్మకతతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో పరిస్థితులను చక్కదిద్దకుండా కేంద్రప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి అమానవీయ సంఘటనలు సమాజానికి తెలియకుండా మీడియాపై, అంతర్జాలంపై అప్రకటిత నియంత్రణను కొనసాగిస్తూ అక్రమకేసులను బనాయిస్తున్న సంఘటనలు ప్రజాస్వామ్య విధానాలకు, ప్రజల హక్కులను జీవించేహక్కును హరించేదిగా మారిందన్నారు. కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న మతతత్వవిధానాలను ప్రతి ఒక్క భారతీయుడు గర్హించాల్సిన అవసరం ఉన్నదని, ఈప్రభుత్వానికి పాలకులకు పాలించే హక్కులేదని అన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు ఈసంఘటనలపై సుమోటోగా విచారణను చేపట్టాలని, వారు డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో నాయకులు చెరుకూరివెంకటేశ్వరరావు, మందాసైదులు, ఫణీంద్రకుమారి, పడికంటిమురళి, వడ్రాణపుమధు, ప్రభాకర్‌లతో పాటు పలువురు ఉన్నారు.

## కేసీఆర్, కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో తెలంగాణ



తిరుమలాయపాలెం, జూలై 24, ప్రభాతవార్త :

ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న తెలంగాణ ప్రజలు సుదీర్ఘ పోరాటం ద్వారా సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగానలో ఉన్న పేద ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు ఆయన కృషి చేశారని టీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాసబైన వీరన్న అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణలో సాగునీరు తాగునీరు విద్యుత్ ఎన్నో మౌళిక వసతులు కల్పించాలని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌నీ దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, వివిధ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పార్టీ ముఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం

మరిపెడ,జూలై24, ప్రభాతవార్త

రాష్ట్రంలని అన్నిరకాల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు పెద్దమొత్తంలో మెస్‌చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న ఘనత తెలంగాన రాష్ట్ర ప్రభుత్వానిదే అని బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర నాయకులు భూక్య ప్రవీణ్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని వీరారం శివారు దంటకుంటతండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. అన్నివర్గాలకు సమానంగా చూస్తుంది ఒక్క తెలంగాణ మాత్రమే అన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలనే ఆలోచనతో మెస్‌చార్జీలను భారీఎత్తున పెంచారన్నారు. ఉమ్మడి ఆద్రప్రదేశ్‌రాష్ట్రంలో రాస్తారోకోలు, ధర్నాలు చేసినా కనీసం 50, 100 కూడా పెంచకపోయేవారని అన్నారు. మెస్‌చార్జీల పెంపుతో రాష్ట్రంలో 9లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తరుణ్, సంతోష్, ప్రేమ, శ్రీనివాస్, బిఆర్‌ఎస్ యూత్ ప్రసిడెంట్ డికెటి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మరిపెడ, జూలై24, ప్రభాతవార్త

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్నారని మరిపెడ వైస్ ఎంపిపి గాదె అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిల్లంచెర్ల గ్రామంలో మండలప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు చెన్నబోయిన నాగన్న అందజేసిన రూ.5వేల విరాళంతో విద్యార్థులకు వర్క్‌బుక్‌లు పంపిణీ చేశారు. ఆయన

## విద్యార్థులు లక్ష్యంతో కష్టపడి చదవాలి : ట్రైనీఐపిఎస్



మధిర,జూలై24ప్రభాతవార్త

విద్యార్థులు భవిష్యత్ లక్ష్యంను ఎంచుకుని కష్టపడి చదవాలని మధిర పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని సిపిఎస్ ఉన్నతపాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులకు గణితపాఠాలను భోదిస్తూ విద్యార్థుల్లో సబ్జెక్టుల పట్ల ఉన్న ప్రతిభపై ప్రశ్నలను వేసి సమాధానాలను రాబట్టారు. ఈసందర్భంగా హెచ్‌ఎం డా.ప్రభుదయాళ్ ఆధ్వర్యంలో పలువురు పేద విద్యార్థులకు వితరణగా అందించేందుకు తీసుకువచ్చిన దుస్తులను పంపిణీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్‌లో ఉన్నతస్థితికి ఎదిగేలా విద్యార్థులు సృజనాత్మకతలను పెంపొందించుకుంటూ కష్టపడి చదవాలని సూచించారు.

## ప్రభుత్వభూమి కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు



మధిర,జూలై24ప్రభాతవార్త

మండల పరిధిలోని మహాదేవపురంలో సర్వేనెం.227లో గతంలో మాలలకు పంచగా మిగిలిన భూమిని కబ్జాచేసిన విషయమై సోమవారం గ్రీవెన్స్‌డేలో బాగంగా జిల్లా కలెక్టర్ విపిగౌతమ్‌కు ఫిర్యాదుచేసారు. ఈసర్వేలో మిగిలిన 1ఎకరం13కుంటల భూమిని 2010లో కొందరు ప్లాట్లుగా చేసి పంచారని, ఈవిషయమై ఫిర్యాదులు చేసిన క్రమంలో కొంతకాలం స్థబ్దతగా ఉన్న ఈ అంశంలో తిరిగి రాజకీయ పలుకుబడితో పట్టాదారుపాస్‌బుక్‌లను ఇప్పించేందుకు గాను ప్రయత్నాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సీమాల కులంలోని పేదలకు చెందిన ఈభూమిని వారికి దక్కేలా చర్యలు చేపట్టాలని మహాదేవపురం గ్రామానికి చెందిన ఆదూరిశ్రీనివాస్, పిల్లికళ్యాణ్,శ్రీను,రాజు తదితరులు కలెక్టర్‌ను కోరారు.




## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



ఎర్రుపాలెం ప్రభాతవార్త:

స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు నందు సోమవారం తెలంగాణ రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు కేటీఆర్ జన్మదిన సందర్భంగా ఘనంగా పార్టీ ఆఫీసు మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, వైస్ ఎంపీపీ సూరనేని రామ కోటేశ్వరరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి, యువజన అధ్యక్షులు కొండెపాటటి సాంబశివరావు చేతుల మీదుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేటీఆర్‌కి భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, స్థానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ఎంపీటీసీ యన్నం సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సగుర్తి కిషోర్‌బాబు, రేమిడిచర్ల సర్పంచ్ చెన్నంరాజు, పురుషోత్తం రాజు, పెద్ద గోపవరం సర్పంచ్ ఇనపనూరి శివాజీ, మీనవోలు సొసైటీ అధ్యక్షులు కుడుముల మసూదన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ వేమిరెడ్డి బాల రాఘవరెడ్డి, ఎర్రుపాలెం ఆలయ కమిటీ చైర్మన్ పాలశెట్టి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదినవేడుకలు



మధిర,జూలై24ప్రభాతవార్త

రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్లతారకరామారావు జన్మదిన వేడుకలను బిఆర్‌ఎస్ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లాపరిషత్ ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆత్కూర్‌లో యూత్ అధ్యక్షుడు అబ్బూరిరామన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్‌ను కట్‌చేసారు. అనంతరం ఆత్కూర్ సర్కిల్ నుండి మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వరకు రాష్ట్రవిత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావుతో కలిసి మోటార్‌సైకిల్‌ర్యాలీలో పాల్గొన్నారు.

అనాధాశ్రమంలో అన్నదానం : కెటిఆర్ జన్మదినాన్ని పురష్కరించుకుని సీనియర్ నాయకుడు మొండితోకసుధాకర్, మాజీమున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకనాగరాణి దంపతుల ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌కెఫౌండేషన్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

మధిర,జూలై24ప్రభాతవార్త



మణిపూర్ సంఘటనలను నిరసిస్తూ సోమవారం మధిర బార్‌అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. నల్లబ్యాడ్జీలను ధరించి సంఘటనలకు బాధ్యులపై కఠినచర్యలు చేపట్టాలని, రాష్ట్రంలో శాంతియుతవాతావరణం నెలకొనేలా కేంద్రప్రభుత్వం, మణిపూర్‌రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేసారు. బార్ అధ్యక్షుడు బోజెడ్లపుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.




# కేటీఆర్ సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది: కొత్వాల

__పాల్వంచ, జూలై 24 - ప్రభాతవార్త:__ యువనేత కేటీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 47వ జన్మదినం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు, పాలు పంచిపెట్టారు. కేటీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ విదేశాల్లో పర్యటించి పలు పరిశ్రమల స్థాపనకు నడుం బిగించారని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంతపురి



రాజుగౌడ్, ఎస్వీఆర్కే ఆచార్యులు, డాక్టర్ ముక్కంటేశ్వరరావు, సోమరాజు దొర, డాక్టర్ సురేష్ పాండ్యా, బీఆర్ఎస్ నాయకులు కాల్వ భాస్కర్‌రావు, కనగాల నారాయణరావు, కాల్వ ప్రకాష్‌రావు, రమణమూర్తి నాయుడు, దాసరి నాగేశ్వరరావు, బండి చిన్న వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, కొత్తపల్లి సోమయ్య, కుమ్మరికుంట్ల నాగ, దారా చిరంజీవి, బొందిల రాంబాబు, బూద గిరి, రేగడి మధు, మిర్యాల వెంకటేశ్వర్లు, గుత్తా మురళి, చంటి, మురళి, నిరంజన్, చేరాలు, కోటి, నవభారత్ ఆనంద్‌లు పాల్గొన్నారు.

## మణిపూర్ హత్య, అత్యాచార బాధ్యులను కఠినంగా శిక్షించాలి

**-మణిపూర్ ప్రభుత్వాన్ని రద్దుచేయాలి**

**-ఉస్మాన్‌ఖాన్**

__ములకలపల్లి, జూలై 24 ప్రభాతవార్త :__



మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం జరిపిన సంఘటన అత్యంత దుర్మార్గమని, అమానవీయ దుర్గటన అని సీనియర్ జర్నలిస్టు, రచయిత ఉస్మాన్‌ఖాన్ తీవ్రంగా ఖండించారు. మణిపూర్ రాష్ట్రంలో మెజార్టీపరమైన మెయిటీలు మైనార్టీలైన నాగాలు, కుకీలపై మారణకాండకు పాల్పడటం వెనుక కరుడగట్టిన మనువాదం ఉందన్నారు. మెజార్టీలైన మెయిటీలకు ఎస్టీ హోదా కల్పించడం అన్న విషయంలో మొదలైన వివాదానికి అధికారంలో ఉన్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ఆజ్యం పోసిందన్నారు. మెజార్టీలైన మెయిటీ ఓట్లను స్థిరపరుచుకునేందుకు గొడవలు సృష్టించిందన్నారు. ఆదివాసీ బిడ్డల నగ్న ఊరేగింపు, లైంగికదాడి జరిగి ఇంతమంది చనిపోయినా చర్చీలు, దేవాలయాలు నేలమట్టమైనా గొడవలు మొదలైన రెండు నెలలకు గానీ ప్రధాని మోడీ స్పందించడానికి సమయం చిక్కలేదంటే ఆయన చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. ఈ దుర్ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, శాంతిభద్రతలను కాపాడలేని మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మండల కోఆప్షన్ సభ్యులు జబ్బార్, బాజీబాబా, యాకూబ్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు**

__కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:__ పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, డీఈలు, టీపీవోలు, ఏఈలతో సమీక్షించారు. రానున్న ఈ రెండు నెలలు పారిశుధ్యం అత్యంత కీలకమని, మురుగుకాలువల్లో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రం చేపించాలని అన్నారు. మురుగునీటి నిల్వలు పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతీ మంగళ, శుక్రవారాల్లో ప్రజలు డ్రైడే పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. హరితహారంలో కేటాయించిన లక్ష్యాలను సాధించాలన్నారు. కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు రఘు, అంకుషావలి, స్వామి, ఉమా మహేశ్వరరావు, డీఈలు, ఏఈలు, టీపీవోలు పాల్గొన్నారు.



## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

__కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:__



టీబీజీకేఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు సూచన మేరకు టీబీజీకేఎస్ అధినాయకత్వం పిలుపు మేరకు జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతిలు పాలొనగని కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. కేటీఆర్ మన తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ శాఖలో ప్రపంచ వ్యాప్తంగా గర్వంచా చెప్పుకునే విధంగా హైదరాబాద్‌లో ఐటీ శాఖలో ప్రపంచ వ్యాప్తంగా గర్వంగా చెప్పుకునే విధంగా హైదరాబాద్‌లోని ఐటీ రంగాన్ని విస్తరింపజేసి ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూసే విధంగా కీర్తి ప్రతిష్టలు కలుగజేశారు. ఆయన మరిన్ని పదవులు అదిరోహించాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలిపారు. 11 మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, గోపు కుమారస్వామి, మోహన్ రెడ్డి, విప్లవ్, రాజేశ్వరరావు, వల్లాల శంకర్, నిమ్మల రాజు, జోసెఫ్, పిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, శనిగరపు శంకర్, ఎండీ సత్తార్‌పాషా, కుమార్, నటరాజ్, సుద్దాల నరసింగం, టీబీజీకేఎస్ నాయకులు బి.రవీందర్, సకినాల సమ్మయ్య, సదానందం, నాగ మోహన్, రవికుమార్, ఉమేష్, కుమారస్వామి, టీఆర్ఎస్ రాజు, రాజశేఖర్, వెజ్జాల శ్రీనివాస్, కొమరయ్య, కలవల శ్రీనివాస్, కట్ల శ్రీనివాస్, భాను కమల్, నాగేశ్వరరావు, రమేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనాల నిర్మాణానికి భూ కేటాయింపులు చేయాలి: కలెక్టర్

__కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:__ గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి భూ కేటాయింపులు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ నుంచి గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు భూ కేటాయింపులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో మంజూరైన 287 పంచాయతీలకు భవనాలు నిర్మాణానికి పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని అన్నారు. నిర్మాణ దశలో ఉన్న భవనాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పర్యవేక్షణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15 వరకు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థలం కేటాయింపుల్లో కొన్ని మండలాల్లో అందుబాటులో లేదని చెప్తున్నారని, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులు స్థలం అందుబాటులో లేన్నట్లు ధృవీకరణ నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు వెంకటేశ్వర్లు, మధుసూధన్‌రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమశాఖల ఇంజనీర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్దిదారులకు వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి

**- పేదలను నిత్యం అబద్దాలతో మోసం చేసే వ్యక్తి కేసీఆర్**

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ**

__కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:__ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా పేద ప్రజలను నిత్యం మోసం చేస్తూ, అబద్దపు మాటలతో కాలం వెళ్లదీస్తూ వంచనకు గురి చేస్తున్న సీఎం కేసీఆర్ తక్షణమే అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి జోరు వాన పడుతున్నా సైతం వందలాది మంది



నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు ఈ కార్యక్రకమంలో పాల్గొన్నారు. దేశం మొత్తం మీద అన్ని రాష్ట్రాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న ఇళ్లను నిర్మించి పేద ప్రజలకు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పేద ప్రజల బతుకులను నిర్వీర్యం చేసేలా ఆ పథకాన్ని రాష్ట్రంలో అమలు పర్చడం లేదని ఆయన దుయ్యబట్టారు. దేశంలో పేద ప్రజలకు విద్య, వైద్యం, నివాసాలను ఉచితంగా అందించాలని దివంగత మాజీ ప్రధాని వాజ్పేయి ఆశయాలను ప్రధాని మోడీ అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం నీతి అయోగ్ సూచన మేరకు రాష్ట్రాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద వేలాది కోట్ల రూపాయల కేటాయిస్తున్నప్పటికీ సీఎం కేసీఆర్ ఆ పథకానికి మద్దతు ఇవ్వకుండా పేద ప్రజల బతుకులను దుర్భరంగా మారుస్తున్నారని దుయ్యబట్టారు. తక్షణమే కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు అబద్దపు హామీలు ఇవ్వడం మానుకొని పేదలకు డబుల్బఎడ్‌రూం ఇళ్లు కేటాయించి ఆదుకోవాలని ఆయన ప్రషభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు యడ్లపల్లి శ్రీనివాస్‌కుమార్, భూక్యా సీతారాం నాయక్, జాడి దేవేంద్ర వరప్రసాద్, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఊకె అబ్బయ్య, బాలగాని గోపీకృష్ణ, పున్నం బిక్షపతి, బిట్రగుంట క్రాంతికుమార్, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, జైన్, రాంచంద్రనాయక్, జోగు ప్రదీప్, ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ బాధ్యులను కఠినంగా శిక్షించాలి

### -నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు



చంద్రుగొండ, జూలై 24 - ప్రభాతవార్త: మణిపూర్‌లో బీజేపీ హింసాకాండపై చంద్రుగొండలోని ఇందిరాగాంధీ సెంటర్ వద్ద లంబాడీ హక్కుల పోరాట సమితి చంద్రుగొండ మండల అధ్యక్షుడు రాందాస్ రాథోడ్ అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి గుగులోత్ మోహన్ నాయక్, జిల్లా అధ్యక్షుడు కేశవ నాయక్, అశ్వారావుపేట ఇంచార్జి రంగ నాయక్, రమేష్ నాయక్, ఆదివాసీ యువశక్తి జిల్లా అధ్యక్షుడు బొర్రా సురేష్‌లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మణిపూర్‌లో జరిగిన స్థానిక గిరిజనులపై తీవ్ర దాడులు చేస్తూ ముగ్గురు మహిళలను వివస్త్రను చేయడం దారుణమన్నారు ప్రభుత్వం నింధితులను వెనకేసుకొని రావడం సరికాదని అన్నారు. మెజార్టీ గిరిజనులు క్రిస్టయన్ మతంలో ఉనానరనే ఆక్రోశంతో ప్రభుత్వం ఈ ఘటనలకు పాల్పడుతుందని అన్నారు. విభిన్న జాతులు, సంస్కృతి కలిగిన భారతదేశంలో ఇటువంటి ఆటవీక ఘటనలు జరగడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బాధితులకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## మణిపూర్ ఘటనకు నిరసనగా న్యాయవాదుల విధుల బహిష్కరణ

కొత్తగూడెం లీగల్, జూలై 24 - ప్రభాతవార్త:



మణిపూర్‌లో ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగించడం, అందులో ఒకరిని సామూహిక మానభంగం చేసి చంపిన సంఘటనను నిరసిస్తూ కొత్తగూడెం జిల్లా కోర్టు న్యాయవాదులు సోమవారం నాడు విధులకు గైర్హాజరయ్యారు. సోమవారం ఉదయం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మణిపూర్ సంఘటనలను ఖండిస్తూ తీర్మానించారు. బార్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, సంతోష్‌లాల్ సాహు, పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాసా యుగంధర్, మనోరమ, జీకే అన్నపూర్ణ, రాజేశ్వరరావు, జీవీ హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 24 - ప్రభాతవార్త:



ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ మేనేజర్, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## మణిపూర్‌లో కుకీ జాతి ప్రజలపై జరుగుతున్న హింస బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర

కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:




మణిపూర్‌లో కుకీ జాతి ప్రజలపై జరుగుతున్న హింస బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రేనని భారత్ బచావో జిల్లా కమిటీ నాయకులు అన్నారు. సోమవారం యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా చైర్మన్ బత్తుల కృష్ణయ్య అధ్యక్షత వహించగా వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు పాల్గొని మణిపూర్‌లో జరుగుతున్న హింసను తీవ్రంగా ఖండించారు. తాళ్లూరి వెంకటేశ్వర్లు, తాండ్ర వెంకటేశ్వర్లు, చార్వాకలు మాట్లాడుతూ... దేశంలో ప్రశ్నించిన వారిని మేధావులు, ప్రొఫెసర్లు, కవులను ప్రొఫెసర్ సాయిబాబా, వరవరావు సైతం దేశద్రోహులుగా కేసులు పెడుతున్నారని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఇవి ఎక్కువయ్యాయని అభిప్రాయ పడానదరు. మణిపూర్ రాష్ట్రం మొత్తం గత 80 రోజులుగా హింసకు పాల్పడటం, అత్యాచారాలకు పాల్పడటం, చర్చీలు, ఇళ్లను కూల్చి వేసి తలగబెట్టడం జరుగుతున్నా మీడియాలో ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఎట్టి ప్రశాంత్, పూలరవీందర్, జోగా రాంబాబు, జోగారావు, శౌరి, పాల్, సూరి, శ్రీనివాస్‌రెడ్డి, లిక్కి బాలరాజు, వేణుగోపాల్, మారపాక రమేష్, వెంకటేశ్వర్లు, హరి, రాజేష్, కృష్ణ, ఎండీ బాసిత్, బిక్కులాల్, కూసపాటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ఇల్లెందు రూరల్, జూలై 24 - ప్రభాతవార్త:



ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల పంచాయతీలో కల్తీ సూరయ్య (56) అనే రైతు వ్యవసాయ పనుల నిమిత్తం వ్యవసాయ క్షేత్రం పనులు నిర్వహిసునతన్న సమయంలో అకాల వర్షానికి విద్యుత్ తీగెలు తన పొలంలో పడిపోయి అది గమనించక రైతు తన పనుల్లో నిమగ్నమై ఉండగా ఆకస్మాత్తుగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. ఈ ప్రమాదం జరగడానికి విద్యుత్ తీగెలే ప్రధాన కారణమని సంబంధిత సంఘటనపై ఏఈడీలను లైన్ ఇన్‌స్పెక్టర్లపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని అధికారులను తెలియజేశారు. జెడ్పీటీసీ ఉమాదేవి, ఎంపీపీ చీమల నాగరత్నం, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జానీ పాల్గొన్నారు.




## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

చుంచుపల్లి, జూలై 24 - ప్రభాతవార్త:



ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో చుంచుపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతిలు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ కారయ్రక్రమంంలో ఆరీఫ్‌ఖాన్, ఖయ్యూం, పెయింటర్ రాజేష్, రాజుగౌడ్, కనుకుంట్ల రవి, రామారావు, జల్లి కిరణ్, రమేష్, అఫ్జల్, మాలోత్ రాజా, బదావత్ శ్రీకాంత్, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, గోవిందు, రామన్, కిట్టు, సాయి, పవన్, కర్ర సాయి, బాలరాజ్, వెంకటసాయి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు




చుంచుపల్లి, జూలై 24 - ప్రభాతవార్త:

మండలంలో యువ నాయకుడు, మున్సిపల్, ఐటీ శాఖాల మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రుద్రంపూర్ తెరాస పార్టీ అధ్యక్షుడు అజీజ్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మండల అధ్యక్షుడు అబ్దుల్ ఉమర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఐటీ రంగంలో తెలంగాణ రాష్ట్రం దూపుకుపోయేలా, ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూస్తూ ఉందంటే ఆ క్రెడిట్ మొత్తం కేటీఆర్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నీ, నిమ్మల సాగర్, సుధాకర్, ప్రసాద్, ఆయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

కొత్తగూడెం లీగల్, జూలై 24 - ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో జీవిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో అత్యున్నత స్థానాలను అదిరోహించాలని తెలిపారు.



# ఈ దీనులకు దిక్కెవరు?

అశ్వారావుపేట–ప్రభాతవార్త

**దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు దాటిపోతున్నది. వయసు పెరుగుతున్నందుకు వేడుకలు చేయడమే తప్ప.,గ్రామీణ ప్రాంతాల్లోని సగటు నిరుపేద ఎలా బతుకుతున్నాడో.,వారి స్థితిగతులెలా ఉన్నాయో.,ప్రభుత్వాలు గొప్పగా ప్రకటించుకుంటున్న సంక్షేమ పథకాలు నిజంగా అవసరమున్నవారి దాకా చేరుతున్నాయో లేదో., గమనించే ఓపిక అవసరం మన యంత్రాంగాలకు లేకుండా పోయింది. ఇది నిజంగా దౌర్భాగ్యం. ప్రజాస్వామ్య పాలనలో, అందునా సంక్షేమ రాజ్యమని సగర్వంగా చెప్పుకు తిరుగుతున్న మన సమాజంలో కొందరి బీదరికాన్ని చూసినప్పుడు సిగ్గుతో తలదించుకోవాలనిపిస్తుంది. అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామం ఇందుకు ఓ మచ్చుతునక. అంతా సజావుగా సాగిపోతున్నదని, ప్రభుత్వాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు చెప్పుకుంటున్న పలురకాల పేర్లున్న పథకాలేవీ ఈ కుగ్రామంలోని కొన్ని అభాగ్య కుటుంబాలకు అన్నం పెట్టడంలేదు. వారి ఆకలి కేకలు నేటి అధునాతన పాలనాంగాలకు వినిపించడంలేదు. వీరిని ఆదుకునే నాథుడే లేడు. అధికార పార్టీ కాళ్ళొత్తే తెలివితేటలుగానీ, కాకా పట్టే స్వభాగం గానీ లేకపోవడంతో ఇక్కడి కొందరి పేదల పరిస్థితి దయనీయంగా ఉన్నది. దీనికి సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న మానవీయ కథనం.**



### ఆ ఇంట్లో అంతా విషాదమే :

కుంచం.మంగరాజు గడచిన కొన్నేళ్ళుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. అతని బార్య శైలజకి ఒక ప్రమాదంలో కుడిచేయి తీసేశారు. ఆమె మరిదికి పుట్టుకతోనే మానసిక వైకల్యం. అత్తగారికి ఫిట్స్. ఇల్లాంతా రోగిష్ఠివాళ్ళే. ఉండటానికి నిలువనీడ లేదు. ఈ కుటుంబానికి డబుల్‌బెడ్ రూం మంజూరు చేయవచ్చు. కానీ అసలు ఈగ్రామంలో తొలిదశలో నిర్మించిన ఇళ్ళలో వీళ్ళకి అవకాశమే ఇవ్వలేదు. ఆ తరువాత మంజూరీలే లేవనుకోండి అది వేరే విషయం. వైద్య నిమిత్తం ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎంతోకొంత ఆర్థిక సాయం ఇప్పించమని వేడుకున్నా.,అధికార పార్టీనుంచి ఆదరించిన వారే లేకపోయారు. ఇదే గ్రామంలో హలావత్.వెంకటమ్మ పరిస్థితి కూడా ఇదే. కిడ్నీ వ్యాధితో అల్లాడిపోతున్నది. పిల్లలతో సంసారం ఈదుతున్నది. ఈమె భర్తకి కూడా అనారోగ్యమే. మరికొందరు., లింగాల.సుజాత, ఎస్‌కె.గులాబి, కొణుజోతు.శ్రావణి, కోసూరి.మంగతాయారు, ఇలా ఇంకెందరో వారి భర్తల్ని కోల్పోయి దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. వీరంతా వితంతు పెన్షన్‌కి అర్హులు. వీళ్ళకి ఇంతదాకా రూపాయి లబ్ధి అందించలేకపోయారు. ఈ పౌరులను పాకిస్తానీయుల్లా చూస్తున్నారు మన స్థానిక పాలకులు. ఇందుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించడం సరికాకపోవచ్చు కానీ, గ్రామ స్థాయిలో కార్యదర్శులున్నారు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, అధికార పార్టీ కార్యకర్తలు ఇలా బోలెడంత యంత్రాంగం ఉన్నది. కానీ ఏం ప్రయోజనం ? పేద వాడి అవసరాలను గమనించలేని వ్యవస్థలెందుకు అవి ఉన్నా ఊడినా ఒకటే అంటూ ఎవరైనా నిందిస్తే అందులో తప్పేముంటుంది. ఇలా ప్రతీ గ్రామంలోనూ అనేక సమస్యలున్నాయి.

## పట్టెడన్నం పెట్టలేని పథకాలెందుకు
## పాలకుల కంటికి కనపడని పేదరికం
## కనీసం పెన్షన్ ఇవ్వడానికి చేతులు రావడం లేదు
## ఆర్టికల్ 14 వీరికి వర్తించదా

పెన్షన్లిస్తున్నాం, సంక్షేమాలు అమలు చేస్తున్నాం అంటూ ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకోవడం కాదు. వాడవాడలా తిరిగితే.,అభాగ్యుల గుడిసెల్లోకి ఒక్కసారి తొంగిచూస్తే.,ఈ తరహా కన్నీటిగాథలెన్నో కనిపిస్తున్నాయి. ఈరోజున మనది అధునాతన నాగరిక జీవనమంటున్నాం. నిజమే కానీ.,సమాజంలోని ప్రతీ కుటుంబం సంతోషంగా ఉండాలికదా. దీన్నిబట్టి చూస్తే స్వాతంత్ర్య ఫలాలు ప్రతీ ఇంటికీ చేరడంలేదని అర్థమవుతున్నది కదా.

### ఆర్టికల్ 14:21 లు ఇక్కడ వర్తించవా ?

సంక్షేమ రాజ్య స్థాపనకోసం దేశంలోని ప్రతీ పౌరుడికీ ప్రభుత్వ పథకాలు అందాలని, తద్వారా వారి ఆర్థిక, ఆరోగ్య, విద్య, ఆకలి అవసరాలు తీర్చాలని రాజ్యాంగం బల్లగుద్ది మరీ చెప్పింది. ఆర్టికల్ 14:21 ల్లో ఈ అంశాలను పొందుపరిచారు. ఎవరైతే ఆర్థికంగా బాగా వెనకబడి ఉంటారో వారందరికీ వ్యక్తిగత లేదా కుటుంబపరంగానైనా, ప్రభుత్వ పథకాలు అంది తీరాలని అందులో చెప్పారు. కనీస జీవన అవసరాలైన ఇల్లు, వైద్యం, బతకడానికి అవసరమైన చేయూత, వంటి కనీస సౌకర్యాలను పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సమకూర్చడమనేది రాజ్యం యొక్క ప్రధాన విధిగా ఆ ఆర్టికల్స్‌లో నిర్వచించారు. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఈ నాడు కూడా గ్రామీణ ప్రాంతాల్లోని కడుపేదలు ప్రభుత్వ ఫలాలు అందుకోలేకుండా అనాగరికంగా బతుకుతున్నారంటే.,ఇందుకు వ్యవస్థల్నే నిందించాలి. స్థానిక సంస్థలే బాధ్యత వహించాలి. కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ నేతృత్వంలో గడపగడప కూ తిరుగుతున్న క్రమంలో వారి టీం ఈ లోటుపాట్లను గుర్తించింది. ప్రస్తుత ప్రభుత్వంలోని పెద్దలు గ్రామాల్లోని ప్రతీ గడపలోకి తొంగిచూసి సగటు నిరుపేదకు పట్టెడన్నం పెడితే అంతకన్నా పుణ్యం మరోటి ఉండదుకదా.



## బాధ్యతలు చేపట్టిన ఎస్సై ప్రవీణ్‌కుమార్

**చుంచుపల్లి, జూలై 24 – ప్రభాతవార్త:**

చుంచుపల్లి ఎస్సైగా ఎస్.ప్రవీణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. పాల్వంచ పట్టణ 2వ ఎస్సైగా పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. 2015వ బ్యాచ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ గతంలో కొమరారం, టేకులపల్లి, కరకగూడెం, పాల్వంచటౌన్ పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించారు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లోని ప్రజలు ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని కోరారు.

## పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 24 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రుద్రంపూర్‌లో 2023–24 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఈ నెల 28వ తేదీన నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగముని నాయక్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు ధరఖాస్తులు సమర్పించాలని కోరారు. సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీర్, మైనింగ్ ఇంజనీరింగ్, మెట్లర్జి ఇంజనీరింగ్‌లో సీట్లు ఉన్నాయని, మరింత సమాచారం కోసం 9885330625, 9885822327 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## గెస్టు లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు

**లక్ష్మీదేవిపల్లి, జూలై 24 – ప్రభాతవార్త:**

కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2023–24 విద్యా సంవత్సరానికి గాను శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఖాళీగా ఉన్న గెస్టు లెక్చరర్ల పోస్టులను భర్తీ చేసేందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే.హవీలా పేర్కొన్నారు. కళాశాలలో రాజనీతి శాస్త్రంలో ఒక పోస్టు, తెలుగులో ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయని, సంబంధిత సబ్జెక్టుల్లో పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండాలని, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని చెప్పారు. 26వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

## ఎన్‌ఎండీసీ క్రికెట్ టోర్నమెంట్‌లో సింగరేణి విజయం

**కొత్తగూడెం, జూలై 24 – ప్రభాతవార్త:**



హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక ఎన్ఎండీసీ క్రికెట్ టోర్నమెంట్‌లో సింగరేణి జట్టు చక్కటి ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. హైదరాబాద్‌లోని మొత్తం 8 ప్రభుత్వ రంగ సంస్థలు తలపడుతున్న ఈ టోర్నీలో గ్రూప్ –ఏలో సింగరేణి సహా ఈసీఐఎల్, మిధానీ, ఎన్ఆర్ఎస్ఈ ఉన్నాయి. గ్రూప్ –బీలో ఎన్ఎండీసీ, బీఎస్ఎన్ఎల్, బీహెచ్ఈఎల్, హెచ్ఏఎల్ జట్టు ఉన్నాయి. ఈ నెల 16వ తేదీన ఈసీఐఎల్ మైదానంలో ఈసీఐఎల్‌తో జరిగిన మ్యాచ్‌లో సింగరేణి జట్టు 15 పరుగుల తేడాతో గెలుపొందగా, ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని విజయ్ ఆనంద్ గ్రౌండ్‌లో మిధానీతో జరిగిన పోటీలో 16 పరుగులతో విజయ ఢంకా మోగించింది. ఇంకో లీగ్ మ్యాచ్ మిగిలి ఉండగానే సెమీ ఫైనల్‌లోకి ప్రవేశించింది. సింగరేణి జట్టు విజయంలో కెప్టెన్ శశికాంత్, మిడిల్ ఆర్డర్ ఆటగాడు శశ్వంత్, బౌలర్లు జగదీష్, హరికిషన్, చిరంజీవిలు కీలక పాత్ర పోషించారు.

# సమస్యలను పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా

**కొత్తగూడెం, జూలై 24 – ప్రభాతవార్త:**

ప్రజావాణిలో సమస్యను పరిష్కరించాలని ప్రజలు అందజేసిన ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఫిర్యాదు దారునికి సమస్య పరిష్కార స్వబావాన్ని ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పారు. చుంచుపల్లి మండలం రాంనగర్‌కు చెందిన రవి దివ్యాంగుల కోటాలో తనకు రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేయాలని చేసిన ధరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డీఆర్‌వోకు ఎండార్స్ చేశారు. పినపాక మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన లక్ష్మి స్వరూప సీతారాంపురం రెవెన్యూ గ్రామ సర్వే నంబర్ 670/18 విస్తీర్ణం 20 కుంట భూమి బీటీపీఎస్ నిర్మాణంలో కోల్పోయానని, తనకు బీటీపీఎస్‌లో ఉద్యోగ అవకాశం కలినపంచాలని చేసిన ధరఖాస్తును తగిన చర్యల నిమిత్తం కలెక్టరేట్‌లోని భూ



సేకరణ విభాగం పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు. బూరనంగపాడు మండలం అంబేద్కర్‌నగర్ గ్రామానికి చెందిన పద్మ తన భర్త అనారోగ్యంతో బాధపడుతున్నాడని, కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటానని, తన ఇద్దరు ఆడపిల్లల పోషణకు ఇబ్బంది పడుతున్నాయని, భర్తకు వైద్యం చేయించలేక ఇబ్బందులు పడుతున్నానని, తనకు ఏదేని ప్రభుత్వ శాఖలో ఉపాధి అవకాశం కల్పించాలని చేసిన ధరఖాస్తును తగు చర్యలు నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, మధుసూధన్ రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌డే వినతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి



### సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోండి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**ఖమ్మం, జూలై 24, ప్రభాతవార్త ః**

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిస్కరించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సంబంధిత శాఖల జిల్లా స్థాయి అదికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్జీదారులను నుండి ధరఖాస్తులను స్వీకరించి తదుపరి చర్య నిమిత్తం ఆయా శాఖల అధికారులను బదలాయించారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామంకు చెందిన బుర్ర భద్రఖాళీ తనకు తల్లంపాడు రెవిన్యూలో సర్వే నెం. 172/13లో తనకు 0.23కుంటల భూమి ధరణిలో పెండింగులో ఉన్నట్లు చూపిస్తున్నందున అట్టి భూమిని తన పేరుమీద చేయించాలని సమర్పించిన ధరఖాస్తులను తగు చర్య నిమిత్తం ఖమ్మం రూరల్ తహాశీల్దార్‌ను ఆదేశించారు. కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన ఎస్‌కె ఖాసీం గ్రామంలో మజీదు ఎ మన్వర్ కమిటీ అద్యక్షునిగా తాను స్వంత ఖర్చులతో మజీదులో ఇంకుడుగుంట నిర్మించడం జరిగిందని అట్టి బిల్లును త్వరితగతిన ఇప్పించాలని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ది అదికారిని ఆదేశించారు. కారేపల్లి మండలం గాదెపాడు గ్రామంకు చెందిన షేక్ మహబూబ్‌సాహెబ్ తనకు కోమట్లగూడెం రెవిన్యూలోని గాదేపాడు గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నెం. 170, 169 నెంబర్‌లో య. 1.15 కుంటల వ్యవసాయ భూమి కలదని, సర్వే నెం. 173కు సంబంధించిన వ్యక్తి తమను మా భూమిపై వివేదిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని, అట్టి భూమిని సర్వే చేసి మాకు న్యాయం చేయగలరని సమర్పించిన ధరఖాస్తును పరిశీలించి విచారణ చేసి నివేదిక సమర్పించాల్సిందిగా తహాశీల్దార్‌ను ఆదేశించారు. గ్రీవెన్స్‌డేలో స్దానిక సంస్ధల అదనపు కలెక్టర్ అభిలాష్ అబినవ్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవిన్యూ అదికారి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## సోలార్ పవర్ ప్లాంట్ సిస్టమ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

### నెలకు రూ. లక్ష కరెంటు బిల్లు ఆదా

**ఖమ్మం, జూలై 24, ప్రభాతవార్త ః**

ఐడీవోసీలో అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్ కొరకు సోలార్ షేడ్‌తో పాటు 100కిలో వాట్ సోలార్ పవర్ ప్లాంట్, గ్రిడ్‌కు అనుసంధాన ప్రక్రియను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో కొత్తగా నిర్మాణం చేసిన ఐడీవోసీలలో ఖమ్మం జిల్లాలో మొట్టమొదటగా పైలట్ ప్రాజెక్టుగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి 100కిలో వాట్ సోలార్ పవర్ ప్లాంట్‌తో రోజుకు 400ల నుండి 500ల యూనిట్ల వపర్ ఉత్పత్తి అవుతుందని, ఇట్టి ప్లాంట్ ఉత్పత్తి పవర్‌ని ఐడీవోసీ అవసరాలకు ఉపయోగించనున్నట్లు ఐడీవోసీ అవవసరాలకు పోనూ మిగిలిన పవర్ గ్రిడ్ అనుసంధానంతో గ్రిడ్‌కు వెలుతుందని, దీనితో విద్యుత్ నికర వనిఇయోగానికి మాత్రమే బిల్లు వస్తుందని కలెక్టర్ అన్నారు. సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుతో నెలకు సుమారు రూ. 80వేల నుండి లక్ష వరకు విద్యుత్ బార్జీల ఆదా అవుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం 100కిలోల వాట పవర్ ప్లాంట్ ఏర్పాటు పూర్తి అయ్యి మొత్తం 800నుండి 1000వాట్ల వపర్ రోజుకు ఐడీవోసీ అవసరాలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్బంగా స్దానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికగుప్తా, విద్యుత్ శాఖ ఎస్ఇ ఏ సురేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, శ్రీ అసోసియేట్ ఎండి టి శ్రీహరిబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం నగర మేయర్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం నందు మేయర్ పూనుకొల్లు నీరజ చేతులమీదుగా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేటీఆర్ జన్మదినం సందర్భంగా సిబ్బందికి మొక్కలను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పాడి గోడ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపమేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్‌లు కొత్తపల్లి నీరజ, బుర్రి వెంకటేశ్వర్లు, డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరి, మేనేజర్ విజయానంద్, ఈఈ కృష్ణలాల్, డీఈలు స్వరూపరాణి, ధరణికుమార్, ఏఈలు నవ్య, జ్యోతి, సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, సాయి, జ్యోతి,పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయండి



### జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధం

### సమావేశంలో లబ్దిదారుల వెల్లడి

**ఖమ్మం, జూలై 24, ప్రభాతవార్త ః**

జిల్లా వ్యాప్తంగా 2018-19,, 2020-21పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇప్పటివరకు మంజూరు చేయలేదని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎంపిక చేసిన లబ్దిదారులకు రుణాలను అందజేయాలని లబ్దిదారులకు డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లబ్దిదారులు తడికమల్ల కృష్ణరావు, చెరుకుపల్లి నాగార్జున, ఖమ్మపాటి విజయ్, మాతంగి వీరబాబులు మాట్లాడు తూ.... 5సంవత్సరాల క్రితం ఎస్సీ కార్పొరే షన్ రుణాల కోసం ధరఖాస్తు చేసుకొని ఇంట ర్వ్యూలో ఎంపిక అయినా లబ్దిదారులను అధికా రులు ఎవ్వరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలు చదివి కూడా ప్రభుత్వం అందించే ఎస్సీ నిధులు ఆసరా ఉంటుందని ఆశపడి రూ. లక్ష లోనుకు రూ. 30వేలు, రూ. 2లక్షలకు రూ. 60వేలు బ్యా oకు ద్వారా డీడీలు తీసి నిధులు మంజూరు అయితే వ్యాపారాలు చేసుకుందామని ఎదురు చూస్తున్న మాకు నీరాశే మిగిలింద న్నారు. ఇప్పటికే పలుమార్లు జిల్లా కలెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడిని కలిసినా కూడా నిధులు మంజూరు కావడం లేదన్నారు. ప్రభుత్వం ఎస్సీలపై వివక్ష చూపుతున్నదని ప్రతి బడ్జెట్‌లో అన్ని రంగాలలో ఉన్న వారికి నిధులు కేటాయించే ప్రభుత్వం మాపై ఎందుకు వివక్ష చూపుతుందన్నారు. అప్పులు తెచ్చి బ్యాంకు డీడీలు తీస్తే అప్పులకు వడ్డీలు పెరుగుతున్నా యని, ఇటీవల బీసీలకు రుణాలు మంజూరు చేస్తామని ఊకదంపుడు మాటలు చేప్పే ప్రభు త్వం మాకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రునాలు మంజూరు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## తమ్ముడి కోసం అన్న ఆరాటం

### అమ్మ అనారోగ్యంతో ఉంది... ఎక్కడున్నా తిరిగా రా తమ్ముడు

### విలేకరుల సమావేశంలో ఎర్రలింగం వెంకటసుబ్బయ్య

**ఖమ్మం, జూలై 24, ప్రభాతవార్త ః**



అమ్మ తీవ్ర అనారోగ్యానికి గురైంది. నీకోసం ఎదురుచూస్తుంది. ఎక్కడున్నా తిరిగి ఇంటికి రావాలని తన తమ్ముడు ఎర్రలింగం నాగేశ్వరరావు(నగేష్)ను అన్న ఎర్రలింగం వెంకటసుబ్బయ్య ప్రాథేయపడ్డారు. ఖమ్మం ప్లెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎర్రలింగం వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.... తమది కడప జిల్లా, పొద్దుటూరు గ్రామమని తన తమ్ముడు ఎర్రలింగం నాగేశ్వరరావు(35)గత 10సంవత్సరాల క్రితం ఖమ్మం పరిసర ప్రాంతాల్లో ఉంటూ సెంట్రింగ్ పనులు చేసుకుంటూ భార్య ఇద్దరు పిల్లలతో ఉండేవాడని, అనంతరం తన భార్య అనారోగ్యంతో మృతి చెందిందని, ఖమ్మం పరిసర ప్రాంతాల్లోనే తన కూతుర్లు కీర్తన (15) మేఘన (13)లతో కలిసి నివసిస్తున్నాడని తెలిపారు. గత కొంత కాలంగా తన తమ్ముడు కుటుంబానికి చెందిన ఆచూకీ తెలియడం లేదని, కనీసం ఫోన్ కూడా చేయలేదని, తమ ఊరికి రావడం లేదని వీరి ఆచూకి కోసం ఎంత వెతికినా ఫలితం లేకుండా పోయిందని తన తల్లి నాగసుబ్బమ్మ తీవ్ర అనారోగ్యంతో ఉందని, అమ్మను చూసేందుకైనా తన పిల్లలతో తమ్ముడు నాగేష్ ఇంటికి తిరిగి రావాలని ప్రాతేయపడ్డారు. వీరి ఆచూకీ ఎవ్వరికైనా తెలిసిన వెంటనే 9502449283,9704341838లకు ఫోన్ సమాచారం ఇవ్వాలని కోరారు. విలేకరుల సమావేశంలో బెల్లంపల్లి నర్సింహులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ పవర్ సిస్టం పుస్తకావిష్కరణ



**ఖమ్మం విద్యావిభాగం, జూలై 24, ప్రభాతవార్త ః**

ప్రముక కవయిత్రి డా॥ మిరియాల కిరణ్‌జ్యోతి రచించిన ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే టెక్స్‌బుక్ ఆన్ ఎలక్ట్రికల్ పవర్ సిస్టం అనే పుస్తకాన్ని ఖమ్మంలో సోమవారం జరిగిన ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఎస్‌బిఐటీ, ఆర్‌జేసీ విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ఇంజనీరింగ్‌లో ఎలక్ట్రికల్ పవర్ సిస్టం విభాగంలో చదివే విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పుస్తక రచచిత్రి కిరణ్‌జ్యోతి మాట్లాడుతూ... ఈ పుస్తకాన్ని రాయడానికి నన్ను పెద్దలు ఎంతగానో ప్రోత్సహించి ముందుకు నడిపించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చినటువంటి గుండాల కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంరతం పుస్తతక రచయితను అతిదులు గౌరవంగా సత్కరించారు. పుస్తక రచయిత చేసిన ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డా॥ కూరపాటి ప్రదీఫ్, డా॥ పంచుమర్తి బాలకృష్ణకాంత్, డా॥ చరణ్, డా॥ ఎవీవీ శివప్రసాద్, డా॥ పి కృష్ణమూర్తి, డా॥ శ్రీపాల్‌రెడ్డి, డా॥ బి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## ఇచ్చిన మాట నిలబెట్టారు

**-పినపాక ఏజెన్సీ సమగ్ర అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం**

**-విద్య, వైద్యంకు అత్యధిక ప్రాధాన్యత**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*

ఇచ్చిన మాట రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెట్టారని ఇచ్చిన మాట ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇచ్చారని, పినపాక ఏజెన్సీ సమగ్ర అభివృద్ధి కోసం స్పెషల్ డవలప్‌మెంట్ ఫండ్స్ ఇచ్చారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలోని పినపాక నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో



మాట్లాడారు. ఇప్పటి వరకు అనేక రకాల సమస్యలు నెరవేర్చడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి అవసరమైన వైద్య సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. విద్య, వైద్యంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఏజెన్సీలో నాణ్యమైన విద్య అందజేయాలనే సంకల్పంతో అన్ని వర్గాలకు రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు ఏర్పాటు చేయడంతోపాటు పాలిటెక్నిక్, ఏకలవ్య స్కూల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వందకు వంద శాతం పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెట్టేందుకు అహర్నిషలు కృషి చేస్తున్నానని, అన్ని రకాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అవసరమైన నిధులు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. రానున్నది మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్ పాల్గొన్నారు.

**-ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయం ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా**

మణుగూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా పినపాక నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమోహన్, శ్రీహరిలు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులతో కలిసి ప్రభుత్వ విప్ రేగాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన ఎస్సైలు


*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మణుగూరు పోలీసు స్టేషన్ నూతన ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టిన ఎస్.శ్రీను, బి.రాజేష్‌కుమార్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగా గొడుగుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మయిల్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా గులాబి సింబల్‌తో చేపించిన గొడుగులు పంపిణీ చేసి ప్రతి మండలానికి 200 గొడుగులు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులకు అండగా ప్రభుత్వం

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*



మున్నూరు కాపులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూర్గంపాడు మండలం మున్నూరు కాపు సంఘం నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*

మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు వీఆర్ఏల ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. వీఆర్ఏలకు రాష్ట్ర ప్రభుత్వం పేస్కేల్ అమలు చేసిన సందర్భంగా ఆనందోత్సాహంతో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి అనంతరం రాష్ట్ర వీఆర్ఏల జేఏసీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు ఈసం భాగ్యలక్ష్మీ, రాణి, స్వప్న, సాలయ్య, అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేదు

**-ఈ నెల 26న పొంగులేటి పర్యటన**

**- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం వచ్చిందని ఎన్నో ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలని తెలంగాణ ఇస్తే వాటిని సీఎం కేసీఆర్ నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలోని పినపాక నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ అని అన్నారు. 2014, 2018లో సీఎం కేసీఆర్ మాయమాటలు చెప్పి నమ్మించి అధికారంలోకి వచ్చారని అన్నారు. యావత్ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వద్దు ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దు అని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. తన హయాంలోనే నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కరెంటు లేని గ్రామాలకు కరెంటు ఇప్పించడం జరిగిందన్నారు. మౌళిక సదుపాయాల కల్పనలో ముందుంచామని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కారం అయ్యేలా చూస్తానని ఆయన అన్నారు. ఈ నెల 26న కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎన్నికైన సందర్భంగా మణుగూరుకు విచ్చేస్తున్నారని పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాగతం పలకనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అదే రోజు మోటార్ సైకిల్ ర్యాలీ స్థానిక హనుమాన్ టెంపుల్ నుండి సురక్షా బస్టాండ్ వరకు నిర్వహించి తర్వాత హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, పార్టీ నాయకులు, వైస్ ఎంపీపీ కేవీ రావు, పుచ్చకాయల శంకర్, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కలిశారు. మణుగూరు మండలం లంకమల్లారం గ్రామంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నిర్మాణం చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మండల విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పీవీ చారి తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్స్ పరిష్కరించకుంటే మెరుపు సమ్మె చేస్తాం

**-మణుగూరు బొగ్గు ముఠా వర్కర్స్ యూనియన్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*

లోడింగ్, అన్‌లోడింగ్ బొగ్గు ముఠా వర్కర్స్ డిమాండ్లు పరిష్కరించకపోతే మెరుపు సమ్మెకు వెళ్తామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు సీపీఐ ఆఫీసు నందు బొగ్గు ముఠా వర్కర్స్ యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. లోడింగ్ అన్‌లోడింగ్ టార్బల్ కట్టుటకు ఒక్క లారీకి రూ.100 ఇవ్వాలన్నారు. గడిచిన 26 నెలలకు పెరిగిన అగ్రిమెంట్ ప్రకారం ఏరియర్స్ చెల్లించాలన్నారు. బీటీపీఎస్ లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులకు రూ.65 చొప్పున చెల్లించుటకు ఇదివరకే అగ్రిమెంటు అయిందని అయినప్పటికీ కొత్త అగ్రిమెంటు ప్రకారం రూ.100 చెల్లించాలని అన్నారు. అనేక మార్లు బీటీపీఎస్ సీఈకి విన్నవించిన పట్టించుకోలేదన్నారు. ఈ సమావేశంలో సోందె కుటుంబరావు, శ్రీకాకుళం వీరమల్లు, జక్కుల రాజబాబు, దాసరి లింగస్వామి, కోటయ్య, రాము, భాస్కర్, సతీష్, వీరన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అనుబంధ యూనియన్‌కు రాజీనామా

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*

మణుగూరు బీఆర్ఎస్ పార్టీ అనుబంధ ఓబీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్‌కు సోమవారం ఆ యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ బాపనపల్లి మహేష్, సెక్రటరీ కర్రీ నాగేశ్వరరావుతోపాటు పలువురు యూనియన్ నాయకులు రాజీనామా చేసినట్లు తెలిపారు. యూనియన్ విధి విధానాలు నచ్చక యూనియన్ నుండి వైదొలుగుతున్నట్లు తమ రాజీనామా లేఖ ఓబీ యూనియన్ గౌరవ అధ్యక్షులు రేగా కాంతారావుకు పంపినట్లు తెలిపారు. వీరితోపాటు జాయింట్ సెక్రటరీ అంబటికర్ర శివ, ఆర్గనైజింగ్ సెక్రటరీ తమ్మినేని ఉప్పలయ్యలు ఆ యూనియన్‌కు రాజీనామా చేసినట్లు తెలిపారు.






# విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

ఇల్లెందు, ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ కోసం చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేసేందుకు, తెలంగాణలో ఎన్నికలకంటే ముందే ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. ఇల్లెందులోని పాత బస్టాండ్ సెంటర్లోని అయితా ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన కొత్తగూడెం జిల్లా సన్నాహక సమావేశంలో జరిగింది. ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత రెండు నెలలుగా గ్రామాల్లో పర్యటిస్తున్నానని తెలిపారు. ఆగస్టు రెండున విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని దానిని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా తిరుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభావం ఉన్న ఖమ్మం ఉమ్మడి జిల్లాకు తీసుకొచ్చారు. అలాంటి ఖమ్మం సభకు ప్రజలు స్వచ్ఛందంగా ఎవరూ రాలేదని, దేశ ప్రధాని వరంగల్‌సభకు ప్రజలు కూడా స్వచ్ఛందంగా రాలేదని ఎక్కడ సభ పెట్టినా పక్క జిల్లాల నుంచి ప్రజలను తీసుకొస్తున్నారని, ఎమ్మార్పీఎస్ సభకు ఎక్కువ మంది స్వచ్ఛందంగా రావాలన్నారు. ప్రధానికి ఎస్సీ వర్గీకరణ చేసేందుకు పలుదఫాలుగా వినతి పత్రం అందజేశామన్నారు. వర్గీకరణ చేయకుంటే జాతి మనుగడ లేకుండా పోతుందన్నారు. అన్ని



రంగాలలో వెనుకబడి ఉన్నామని, 2009లో వర్గీకరణ జరగటం వలనే తమ జాతికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. 19 సంవత్సరాలుగా వర్గీకరణ లేక నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్లలో వర్గీకరణ లేకపోవడంతో అభివృద్ధి చెందలేదన్నారు. 29 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నడుస్తుందని, ఎస్సీ వర్గీకరణ జరిగితేనే జాతికి లాభం ఉంటుందని తెలిపారు. ఏబీసీడీ వర్గీకరణ జరగటం వల్ల 20 వేల ఉద్యోగాలు వచ్చాయని, పూర్తి స్థాయిలో చేసుతనే ముందు తరాలకు చదువులతో పాటు, ఉద్యోగాలలో స్థానం లభిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ చుట్టూ తెలంగాణ రాజకీయాలు నడుస్తున్నాయని, 10 ఏళ్ల కాంగ్రెస్ అధికారంలో ఉండి వర్గీకరణ బిల్లు పెట్టలేదన్నారు. రాజశేఖర్‌రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు, మన్మోహన్ సింగ్ నుంచి సోనియాగాంధీ వరకు ఎన్ని సార్లు కలిశామో తెలియదని, అయినా బిల్లు పెట్టలేదన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందేనన్నారు. కేసీఆర్ ఎస్సీ వర్గీకరణ చేయటంలో మాట నిలబెట్టుకోలేదని మంద కృష్ణమాదిగ స్పష్టం చేశారు. ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకొని వెళ్లి ఎస్సీ వర్గీకరణకు ఇచ్చిన మాట మరిచారన్నారు. 18 శాతం రిజర్వేషన్‌లో ఎస్సీలలో మాదిగలకు తమిళనాడు రాష్ట్రంలో 3 శాతం అమలు చేస్తున్న తెలంగాణ లో ఒక్క మంత్రి లేరన్నారు. కేసీఆర్ మాదిగలను అనగదొక్కి రెండు సార్లు అధికారంలోకి వచ్చారని తెలిపారు. 11 శాతం ఉన్న మాదిగలకు తెలంగాణలో మంత్రి పదవులు ఎందుకు దక్కలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి తెలంగాణలో ముఖ్యమంత్రి కావాలని ఎస్సీ వర్గీకరణ చేయాలని మాట్లాడుతున్నారని, పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ కోసం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మాదిగలు 80 శాతం ఓటర్లు ఉన్న మధిరలో మాలలు గెలుస్తున్నారని, దేశ వ్యాప్తంగా పర్యటన చేసి మాదిగలను ఏకం చేసి ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



ఇల్లెందు, ప్రభాతవార్త : రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఇల్లెందులో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, తన క్యాంపు కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం కేక్ కట్‌చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంట్లాడుతూ తెలంగాణ యువతరానికి ఆదర్శమని, భావితరాలకు ఆశాకిరణమని, యువకిశోరంమని కొనియాడారు. సంక్షేమంలో వెలకట్టలేని ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్న యువ నాయకుడని అభిప్రాయపడ్డారు. విదేశాలకు ధీటుగా ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చి విశేష అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ ఉమాదేవి, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, బీఆర్ఎస్ నాయకులు మనోహర్‌తివారి, పరుచూరి వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు వార రవి, కటకం పద్మావతి, సయ్యద్ ఆజాం, తోట లలితశారద, జేకే శ్రీను, కడగంచి పద్మ, చీమల సుజాత, గిన్నారపు రజిత, అంకెపాక నవీన్, వాంకుడోత్ తార, ఎంపీటీసీలు పూనెం లింగమ్మ, సర్పంచి వల్లాల మంగమ్మ, నాయకులు శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, మేకల శ్యామ్, గిన్నారపు రాజేశ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఇళ్లు నిర్మించుకునే వారు దళారులను నమ్మొద్దు - టీఎస్ బిపాస్ లోనే అప్లై చేయాలి



ఇల్లెందు, ప్రభాతవార్త : అవినీతి రహిత పాలన ప్రజలకు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్తగా ఇళ్లు నిర్మించుకునే వారు టీఎస్‌బిపాస్‌లోనే అప్లై చేసుకోవాలని, దళారులను నమ్మొద్దని తెలిపారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు. పర్మిషన్ తీసుకున్నాకే ఇళ్లు నిర్మించుకోవాలని, లేనిచో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. పర్మిషన్ తీసుకొని ఇళ్లు నిర్మించుకునే వారికి ఆథరైజ్ కన్స్ట్రక్షన్ కింద ట్యాక్స్ కూడా తక్కువ పడుతుందని వివరించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుందని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. చెత్తను ఎవరు కూడా బయట వేయొద్దని చెత్త వాహనాల్లోనే వేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈ నవీన్‌కుమార్, టీపీవో అవినాష్, టీపీఎస్ సతీష్,ఏఈ కుమారస్వామి, ఏఈ శంకర్ పాల్గొన్నారు.

## పొలంలో విద్యుదాఘాతంతో రైతు మృతి



ఇల్లెందు, ప్రభాతవార్త : పొలంలోనే విద్యుధాఘాతంతో రైతు ప్రాణాలు విడిచాడు. ఇది ఇల్లెందు మండలం సుదిమళ్ల పంచాయతీ పరిధిలో సోమవారం జరిగింది. రైతు కల్తి సూరయ్య పొలంలో పని చేస్తుండగా విద్యుధాఘాతం అయి అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బానోత్ హరిప్రియ సంఘటన స్థలానికి చేరుకొని సందర్శించి విచారం వ్యక్తం చేశారు. వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనుల నిమిత్తం ప్రమాదవశాత్తు మృతి చెందడం విచారకరమన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉమాదేవి, ఎంపీపీ నాగరత్నమ్మ, కోఆప్షన్ సభ్యుడు ఘాజి, బీఆర్ఎస్ నాయకులు జానీ, సుగునయ్య తదితరులు పాల్గొన్నారు. విద్యుధాఘాతంతో మృతి చెందిన రైతు కుటుంబాన్ని జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లులు కూడా పరామర్శించారు. రైతుకు తగిన నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు కె. సారంగపాణి, ఎస్‌కె యాకూబ్‌షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం ఇల్లెందులోని ఎంపీడీవో కార్యాలయం ముందు వర్షంలో కూడా కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కొమరారం ఎంపీటీసీ అజ్మీర బిచ్చ సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అధికారుల బెదిరింపులను మానుకునే విధంగా చూడాలని జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్యకు జేఏసీ ప్రతినిధి బృందం విన్నవించింది. కార్యక్రమంలో నాయకులు పాయం వెంకన్న, రామెట్టి నరసింహారావు, జి.లక్ష్మణ్, మోహన్‌రావు, విజయ్, కిరణ్, శ్రీను, అరుణ, కమల, సుమలత, ఆర్కే, కిశోర్, రంజిత్, నాగరాజులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేస్తున్న జీఎంలకు సన్మానం



ఇల్లెందు, ప్రభాతవార్త : కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో జీఎంలుగా పనిచేసి ఈనెలలో పదవీ విరమణ చేయనున్న జీఎంలు జి.సూర్యకుమార్, ఎల్వి గణపతిరావు, సి.స్వామినాయుడులను సోమవారం ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం జాన్ ఆనంద్, అధికారులు సన్మానించారు. వారి సేవల్ని కొనియాడారు. అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని అన్నారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారావు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, ఏజీఎంఐడీ ఎం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ ప్రభాకర్‌రావు, అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, వెంకటరామ చంద్ర, జీవీ మోహన్‌రావు, కే.విజయ్‌భాస్కర్, దిలీప్‌కుమార్ ధనుంజ యరెడ్డి, మల్లారెడ్డి, మహేష్, యూసఫ్, అంజిరెడ్డిలు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో మహిళల పట్ల జరిగిన సంఘటనకు నిరసనగా దిష్టి బొమ్మ దహనం

కామేపల్లి, జూలై 24 ప్రభాతవార్త : మణిపూర్‌లో కుకీ గిరిజన మహిళలపై సామూహిక అత్యాచారం జరిపి వారిని నగ్నంగా ఊరేగించి ముగ్గురు మహిళలను హత్య చేసిన కిరాతకం,అనాగరికతకు బీజేపీ, ప్రధాన మంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షాలే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘటనకు నిరసనగా కామేపల్లి మండల కేంద్రంలో కామేపల్లి అఖిలపక్షం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను సోమవారం దగ్ధం చేశారు. ఈ



నిరసన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, ప్రజాపంథ మండల కార్యదర్శి ఎస్‌వీ రాకేష్, సీపీఐ జిల్లా మహిళా నాయకురాలు ఏపూరి లతాదేవి, ఎన్‌డి జిల్లా నాయకులు కోల లక్ష్మీనారాయణ, లాల్యాతండా సర్పంచ్ మాలోత్ రామచందర్, భూక్యా శ్రీరాములు, ఉప్పరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య మెరుగని పంచాయతీలు

- సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం - పంచాయితీ వర్కర్ల సమ్మెతో స్థంభించిన పారిశుధ్యపనులు- తాత్కాలిక వర్కర్లను అడ్డుకుంటున్న కార్మికులు

దమ్మపేటరూరల్, ప్రభాతవార్త : మండలంలో పంచాయితీలు మురుగునీటితో అస్తవ్యస్తంగా ఉన్నాయి.గత కొన్ని రోజులుగా పంచాయితీ కార్మికులు తమ డిమాండ్లను తీర్చాలంటూ చేస్తున్న సమ్మెకారణంగా పంచాయితీలు పారిశుద్య పనులు లేక అస్థవ్యస్థంగా మారుతున్నాయి. అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించేదిశగా వేరు క్రొత్త వర్కర్లను ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చి తాత్కాలికంగా సమస్యలను పరిష్కరించాలని చేసే ప్రయత్నాలను పంచాయితీ కార్మికులు అడ్డుకుంటున్నారు. వారి యొక్క డిమాండ్లను ప్రభుత్వం తీర్చేంతవరకు క్రొత్త వ్యక్తులను పారిశుధ్య పనులకు హాజరుకానివ్వమని సమ్మె చేస్తున్న కార్మికులు పట్టుదలతో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే జమేదారుబంజర పంచాయితీలో ట్రాక్టర్ ద్వారా పారిశుద్య పనులు చేస్తున్న వారిని అడ్డుకున్నారు. ఇదంతా ఇలా ఉంటే పంచాయితీలో ప్రతిరోజు చెత్తను శుభ్రం



చేయడానికి ప్రతి పంచాయితీలో పారిశుద్య పనులను చేయడానికి గతంలో ప్రభుత్వం అధనపు సిబ్బంధిని నియమించింది.వర్షాకాలం లో పంచాయితీ కార్మికులు సమ్మెబాట పట్టడంతో ప్రజలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రతివీధిలో చెత్త పేరుకుపోయి దోమలు,ఈగలతో దుర్వాసనలు వస్తున్నాయని గృహ యజమానులు ఆవేధన చెందారు. మారుమూలపల్లె గ్రామాల పంచాయితీ లలో నైతే డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేనందున మురికినీరు నిల్వ ఉండటంతో డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశాలున్నాయని గ్రామస్థులు ఆవేధన చెందారు. గ్రామాలలో ఎక్కడా కూడా బ్లీచింగ్ కూడా ఇంతవరకు చల్లించలేదు. ప్రభుత్వ వైద్యశాల వారితో దోమల పిచికారి వంటి ముందస్థు చర్యలు తీసుకోవడంలో పంచాయితీ కార్యదర్శులు విఫలమయ్యారు. ఎక్కడ చూసిన మురికి నీరు, వర్షపు నీరు నిల్వలు, దుర్వాసన వెదజల్లుతున్న డ్రైనేజీలు దర్శనమిస్తున్నాయి. వీటికి తోడుగా ప్రతిరోజు త్రాగునీరు అందివ్వ దంలో పంచాయితీలు విఫలమవుతున్నాయని, దానివల న నీటటి ఎద్దడి సమస్య ఉత్పన్నమ వుతోందని గ్రామస్థులు ఆవేధన వ్యక్తం చేస్తు న్నారు. అనేక సమస్యలతో ప్రతి పంచాయితీలో సర్పంచ్లు, కార్యదర్శులు ప్రజలనుండి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. త్వరగా పంచాయితీ కార్మికులను విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, లేదా ప్రత్యామ్నయ వర్కర్లతో ప్రజల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.




## జిపి కార్మికుల మానవహారం



దమ్మపేట, జూలై 24 ప్రభాతవార్త: రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో జోరువానను సైతం లెక్కచేయకుండా స్థానిక మందలపల్లి ప్రధాన సెంటర్కు చేరుకొని మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిపి కార్మికులు మాట్లాడుతూ తాము ఇన్నిరోజులుగా కాలే కడుపులతో సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి కనీసం కనికరం లేదని అన్నారు. ఈ రాష్ట్రంలో సామాన్యులు, పేదలు, కార్మికులు బ్రతికే పరిస్థితి లేదని, వారి హక్కులను ప్రశ్నించే హక్కు లేదని వాపోయారు. ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు, కార్మికులు, రైతులు బుద్ధిచెబుతారని అన్నారు. మేము ఎవరూ చేయని పనులు చేస్తుంటే మమ్మల్ని చులకనగా చూస్తున్నారని కనీస హక్కులను సాదించుకునేంతవరకూ అలుపెరుగని పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 31 గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం అశ్వారావుపేటలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను పురష్కరించుకొని మెచ్చా నాగేశ్వరరావు కేక్ కట్ చేశారు. పట్టణంలోని చీమకుర్తి వెంకటేశ్వరరావు వీధిలో రూ.10లక్షలతో నూతనంగా మంజూరి కాబడిన డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కాగా ఆ ప్రాంత వాసులు సిసి రోడ్డు కావాలని కోరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా బిసి బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన కెటిఆర్ పుట్టిన రోజు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విద్యార్థులకు చాక్లెట్స్, బిస్కెట్లను పంపిణీ చేశారు. విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. అనంతరం స్థానిక వికెడివి కళాశాలలో రాజ్యసభ సభ్యులు, హెట్రో సంస్థ అధినేత బండి పార్థసారధి రెడ్డి ఆదేశాలతో ఏర్పాటు చేసిన జాబ్మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ




జాబ్మేళాకు 300ల మంది హాజరు కాగా వారికి వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా వివిధ విభాగాలలో 75 మందిని హెచ్ఆర్ జైపాల్ రెడ్డిల ఆద్వర్యంలో ఎంపిక చేశారు. అదే విధంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, సత్యవరపు సంపూర్ణ, ప్రకాషరావు, శేషుబాబు, చలపతిరావు, మోహన్రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్సిని తనిఖీ చేసిన జిల్లా వైద్యులు

దమ్మపేట, జూలై 24 ప్రభాతవార్త:



మండల కేంద్రం దమ్మపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాదికారులు సోమవారం తనిఖీలు జరిపారు. డిఎంహెచ్ఓ డాక్టర్ సుకృత, డిపిహెచ్ఎన్ అన్నామేరీలు పిహెచ్సిలో అన్ని వార్డులను తనిఖీ చేసి వైద్యాధికారికి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక బాబు నర్సింగ్హోమ్ను తనిఖీ చేసి వారికి సూచనలు చేశారు. మారప్పగూడెం ఆశ్రమ పాఠశాలలో జరిగిన హెల్త్ క్యాంప్ను మానటరింగ్ చేశారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మణిదీప్, సూపర్వైజర్లు బద్రమ్మ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉరితాళ్ళతో జిపి కార్మికుల నిరసన



అశ్వారావుపేట రూరల్, జూలై 24 ప్రభాతవార్త: పలు సమస్యలు పరిష్కారం, డిమాండ్ల సాధనలో భాగంగా ఉరితాడును వేసుకొని గ్రామ పంచాయతీ కార్మికులు తమ నిరసనను తెలియజేశారు. సమ్మె సోమవారం నాటికి 19వ రోజుకు చేరుకుది. సమ్మె శిబిరం వద్ద ఉరివేసుకొని నిరసన తెలిపారు. కార్మికులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఏమాత్రం మమ్మల్ని పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని వాపోయారు. ఈ కార్యక్ర మంలో మట్లకుంట కామేశ్వరావు, యాదగిరి వెంకటప్పయ్య, కేశుపాక నర్సింహ, ముత్తారావు, నాగేంద్రరావు, మురళి, రంజిత్సింగ్, అప్పన్న పాల్గొన్నారు.

## స్త్రీలకు టైలరింగ్లో ఉచిత శిక్షణ

అశ్వారావుపేట రూరల్, జూలై 24 ప్రభాతవార్త: భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో స్త్రీలకు టైలరింగ్లో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సంస్థ డైరెక్టరన నవీన్ బాబు సోమవారం పేర్కొన్నారు. ఖమ్మంలో జరుగు ఈ శిక్షణ కాలపరిమితి 30 రోజులని అభ్యర్థులు టెన్త్ మెమో, తెల్ల రేషన్ కార్డు, ఆదార్ కార్డు, ఫొటోలు 4, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్లు ఎస్బిఐ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఉచిత శిక్షణతో పాటు శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతి, ఉచిత భోజన సౌకర్యం, ఉచితంగా యూని ఫామ్, టూల్ కిట్స్ ఇస్తారని వివరాలకు 63014 38045, 98850 62799,8125394333 నెంబర్లకు సంప్రదించా లని సూచించారు.

## గురుకులాలలో వైద్యశిబిరం

అన్నపురెడ్డిపల్లి, జూలై 24, ప్రభాతవార్త



వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉండటంతో మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో యంర్రగుంట ప్రాథమికఆరోగ్యకేంద్ర వైద్య బృందం సోమవారం వైద్యశిభిరం నిర్వహించారు. విద్యార్థినీ,విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వసతి గృహాలలో ఎక్కువగాచర్మ సమస్యలు తలెత్తుతాయని, దానికి కారణాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ వైద్యశిభిరంలోవైద్యాధికారిణి ప్రియాంక, సూపర్వైజర్ కళ్యాణ్, కృష్ణయ్య, సిబ్బంది నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ఈశ్వరమ్మ,ఆశాలు అనూరాధ, వాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

అన్నపురెడ్డిపల్లి, జూలై 24, ప్రభాతవార్త రెవెన్యూ వ్యవస్థలో ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు మద్య వారధిగా పనిచేస్తున్న గ్రామ సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తెలంగాణా ప్రభుత్వం సోమవారం జివో విడుదలచేయటంతో మండల కేంద్రంలో గ్రామ సహాయకుల ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సహాయకుల మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కష్టాన్ని చూసి ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, వారికి జీవితాంతం ఋణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయకులు శ్రీవాణి, శ్రీకాంత్, రాంప్రసాద్, మోహన్, లాలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గ్రామ కమిటీ నియామకం



అశ్వారావుపేట రూరల్, జూలై 24 ప్రభాతవార్త: మండల పరిదిలోని పేరాయిగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఖమ్మం టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాధం, నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర, మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో గ్రామ కమిటీ అధ్యక్షునిగా నర్రా రాకేష్, ఉపాధ్యక్షులుగా నార్లపాటి సురేష్, కార్యదర్శిగా నార్లపాటి రాంబాబులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.



# కాంగ్రెస్ పాలనలోనే సమస్యల పరిష్కారం

## -గడప గడపకు కాంగ్రెస్

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 24

తెలంగాణ రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించబడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు బానోతు విజయాబాయి అన్నారు. సింగరేణి మండలంలో సోమవారం పాతకమలాపురం, కొత్త కమలాపురం పంచాయతీలలో పాదయాత్ర చేసారు. మాజీ ఎంఎల్ఏ, మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామాలలో ప్రతి గడపకు తిరుగుతూ స్తానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా పాలన ఉంటుందన్నారు. రైతులకు రూ. 2లక్షల ఋణమాఫీతోపాటు పెట్టుబడి సాయం రూ. 15వేలు, సబ్సిడిపై విత్తనాలు, రైతుబీమా వంటి



సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. నేడు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు అదేవిధంగా ప్రతి ఏడాది రెండులక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించటంతో పాటు ఉన్నత చదువులు చదివే విద్యార్దులకు ప్రభుత్వమే ఆర్దిక సాయం అందజేయడంతోపాటు మౌలిక సదుపాయాలు సమకూరుస్తుందన్నారు గత 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అవినీతిమయంగా మారిందని, త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారని చెప్పారు. పాత కమలాపురం ఇద్దరు వార్డు సభ్యులు,



ఉపసర్పంచ్ రమేష్, కాంగ్రెస్పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీనునాయక్, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్నాయక్, ఎస్కె సైదులు, వడ్డె అనంతయ ్య, ఉపేందర్, షేరు, గుత్తా గంగయ్యు, గమిడి నరసింహారావు, ప్రసాద్,అజ్మీర హేమ్లా, కిషోర్, రంగారావు, ఆళ్ల ఉపేందర్, ఆవుల వెంకటేశ్వరు ్లు, వడ్డె అనంత రామయ్యు, సంతు, వెంకటేష్, వల్లపు రాజేష్ ,రెడ్డబోయిన గోపి, లక్ష్మయ్యు,

# యువతకు దిక్సూచి కెటిఆర్

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 24

యువతకు తెలంగాణ రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారకరామారావు నేటి యువతకు దిక్సూచిగా ఉన్నారని ఎంపిపి మాలోతు శకుంతల, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, మాజీ మండల కార్యదర్శి అజ్మీరవీరన్న అన్నారు. కెటిఆర్ జన్మదిన వేడుకల సందర్బంగా మండల పార్టీ నేతలు బారీ సంఖ్యలో మోటార్సైకిల్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ వద్ద తెలంగాణా తలి ్ల విగ్రహం వద్ద పార్టీ అధ్యక్షులు ఉమాశంకర్ల ఆధ్వర్య ంలో సోమవారం కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఐటి రంగంలో పెనుమార్పులను తీసుకరావడంతోపాటు అనేక



కంపెనీలను హైదరాబాద్కు తీసుకవచ్చిన ఘనత కెటిఆర్కే దక్కుతుందన్నారు. ఐటి రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకవస్తూ అనేక మంది యువతకు ఉద్యోగవకాశాలు కల్పిస్తున్న ఘనత కెటిఆర్కే దక్కుతుందన్నారు. త ండ్రికి తగ్గ తనయుడిగా పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తున్న కెటిఆర్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అనంతర ం భారీ



మోటార్సైకిల్ర్యాలీతో వైరా జరిగే కార్యక్రమాలకు తరలివెళ్లారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, తోటకూరి పిచ్చయ్యు, ముత్యాల సత్యనారాయణ, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, దుగ్గ ్గనేని శ్రీనివాసరావు, దారావత్ మంగీలాల్, దారావత్ పాండ్యానాయక్, ఎండి హనీఫ్, డేగల ఉపేందర్, బానోతు పద్మావతి, షంషుద్దీన్, అజ్మీర అరుణ, ఎంపిటిసి మూడు జ్యోతి మోహన్, మైనార్టీ అధ్యక్షులు గౌస్పాషా, రైతుబంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు, బిసి సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, కరణ్సింగ్, తొగర శ్రీను, బానోతు వీరన్న (చక్రం) తదితరులు పాల్గొన్నారు

# మదన్లాల్ ఆధ్వర్యంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు

**-జూలురుపాడు టు వైరా వరకు జనసంద్రంగా మారిన రహదారి-వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన జనం**

**-తెలంగాణ రాష్ట్ర అభివృద్దే కెటిఆర్ లక్ష్యం-ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుంది**

వైరా,జులై24,ప్రభాతవార్త:

వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటి పురపాలక శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. మంత్రి కెటిఆర్ పుట్టినరోజు సందర్బంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలురుపాడు మండలం కొమ్ముగూడెం నుండి ఏన్కూరు, జన్నారం, కొణిజర్ల మండలం



పల్లిపాడు మీదుగా వైరా వరకు భారీ బైక్ ర్యాలీతో సుమారు 8వేల మందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా రింగు రోడ్డు వదనద హాజరైన భారీ జనసమూహం మధ్య బానోతు మదన్లాల్ హ్యాపీబర్త్డే కెటిఆర్ అంటూ కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం జరిగిన సభలో బానోతు మదన్లాల్ మాట్లాడుతూ తెలంగాణ





రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తనయుడు ఐటి పురపాలక శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముందుకు పోతున్నారని, దేశానికే ఆదర్శంగా మోడల్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకెళ్లిన ఘనత కెటిఆర్ది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో అన్ని రంగాల్లో సంక్షేమం పథకాల్లో అభివృద్ధిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని, దేశంలోని పలు రాష్ట్రాలు సైతం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల వైపు చూస్తాయని, ముచ్చటగా మూడోసారి త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, ప్రతిఒక్కరూ మళ్లీ ఈ రాష్ట్రానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే



పాలించాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు బిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## వైరాకు తరలివెళ్లిన మదన్లాల్ యువసేన నాయకులు



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 24

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు, ఐటి పురపాలక మంత్రి కెటిఆర్ జన్మదినం సందర్బంగా వైరాలో సోమవారం జరిగిన నియోజకవర్గ స్తాయి బైక్ర్యాలీకి గిద్దవారిగూడెం మాజీ ఎంఎల్ఏ మదన్లాల్ యువసేన నాయకులు తరలివెళ్లారు. తెలగల్ల రామారావు,బుచ్చిబాబు, కడారి వెంకట్ల ఆధ్వర్యంలో బారీ సంఖ్యలో యువకులు ర్యాలీగా వెళ్లారు. మండలంలోని 41 పంచాయతీల నుండి మాజీ ఎంఎల్ఏ మదన్లాల్ అబిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళా ్లరు. ఈ కార్యక్రమంలో పొడుగు హరీష్, డేగల కోటేష్, సురేష్, వెంకటేశ్, నిమ్మల నాగరాజు, లింగయ్యు, మల్లయ్యు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల ఆధ్వర్యంలో రక్తదానం



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 24

సింగరేణి మండలానికి చెందిన జిల్లా బిఆర్ఎస్ యువజన నాయకులు ముత్యాల వెంకట అప్పారావు ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ కార్యాలయంలో యువకులు రక్తదానం చేసారు. కెటిఆర్ పుట్టినరోజు పురస్కరించుకుని యువకులు రక్తదానం చేయడానికి సమాయత్తం చేయడంతో పాటు తాను రక్తదానం చేసారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూధన్తో కలసి కార్యాలయంలో కేక్ కట్ చేసి మొక్కలను నాటారు. ముత్యాల వెంకట అప్పారావును తాతా మదు అభినందించారు.

## న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వినతి



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 24

చాలీ చాలని వేతనాలతో పంచాయతీలలో పనిచేస్తున్నామని తమ న్యాయమైన డిమాండ్లకు సానుకూలంగా మద్దతివ్వాలని కోరుతూ పంచాయతీ సిబ్బంది మండల అధికారులకు వినతిపత్రం అందజేసారు జిపి కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారంకు 19వ రోజుకు చేరుకుంది. కార్మికులతో పాటు జెఎసి నేతలు కొండబొయిన నాగేశ్వరరావు, కె నరేంద్ర, వై ప్రకాష్లు ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో వెంకటేశ్వం రావులకు వినతి ప త్రం అందజేసారు. ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమ్మెను విచ్చిన్నం చేయడానికి యత్నిస్తుందని అధికారులు భాగస్వామ్యం కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, జిపి వర్కర్స్ యూనియన్నాయకులు ఎస్కె హుస్సే న్, పాలిక తిరపయ ్య, హేమచంద్, కొమరయ ్య, సుక్యా, రాంబాబు, భద్రయ్యు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## మణిపూర్ అల్లర్లకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి






**సత్తుపల్లి, జూలై 24,ప్రభాతవార్త:**

మణిపూర్‌లో రెండు జాతుల మధ్య జరుగుతున్న అల్లర్ల నేపథ్యంలో వందలాది అమాయక ప్రజలు మృత్యువాత పడుతుంటే కేంద్రం




నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని సత్తుపల్లిలో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ , పార్టీలు వేరువేరుగా ర్యాలీ నిర్వహించారు. నేషనల్ క్రిస్టియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య జరుగుతున్న దాడులకు మత రాజకీయం చేస్తున్నారని, మణిపూర్‌లో జరిగిన హింస వల్ల దేశ ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. ఈ ర్యాలీలో ఫాస్టర్స్ సామ్యూల్ సుధాకర్, కౌన్సిలర్‌లు అనీల్, రఘు మరియు ఇతర ఫాస్టర్లు మత పెద్దలు పాల్గొన్నారు. సోమవారం అఖిలపక్షం నిర్వహించిన నిరసన ర్యాలీకి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు డా. రాగమయి, దయా నంద్ మద్దతు తెలిపారు. మణిపూర్‌లో సంఘటనలు మోడీ ప్రభుత్వ చేతగాని తనానికి ఇది నిదర్శమన్నారు. ఈమె వెంట క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఫాస్టర్స్ అలవాల కరుణాకర్, క్రిస్టియన్ మత పెద్దలు, తదితరులున్నారు. మణిపూర్‌లో సామూహిక అత్యాచారాలకు, హత్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించి మణిపూర్ ప్రజలకు రక్షణ కల్పించాలని సీపీఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. ర్యాలీ నిర్వమించి బాధితులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్‌పాత్ సంఘం నాయకులు ఎ. ప్రభాకర్; కృష్ణ,వెంకన్న, వెంకటేశ్వరరావు, శ్రీను, వెంకటమ్మ, ప్రభావతి, శ్యామల, నాగమ్మ,రమణ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు ప్రమాదబీమా రూ. 10 లక్షలు ఇవ్వాలి

**కల్లూరు, జులై 24, ప్రభాతవార్త**



ప్రమాదకరమైన జీవన పోరాటాన్ని కొనసాగిస్తూ, కుటుంబ పోషణే భారమైన ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లు వృత్తిలో ఉండగానే ప్రమాద వశాత్తు, అర్ధాంతరంగా మరణిస్తున్నారని, వారి జీవితాలకు భరోసాగా ప్రభుత్వం గుర్తించి కార్మిక శాఖ ద్వారా వచ్చే జీవితభీమా రూ. 10 లక్షలు ఇవ్వాలని ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ జిల్లా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు అన్నారు. సోమవారం గ్రామపంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జిల్లా కమిటిని అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. సండ్ర మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని, రానున్న రోజుల్లో కూడా ప్రభుత్వ సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయన్నారు. జిల్లా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు, కార్యదర్శి ఎస్‌కె. అసీం షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు ప్రమాదవశాత్తు జరిగిన మరణాలకు రూ. 10 లక్షల జీవిత బీమా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు జిల్లా కార్యాలయానికి కావాల్సిన స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలని కోరారు. జిల్లా కమిటికి లీగల్ అడ్వైజర్‌గా ఎస్‌కె. పాషా, మీడియా జిల్లా ఇంఛార్జి దాసరి డేవిడ్ రాజును జిల్లా కమిటిలో తీసుకున్నారు. రైతుబంధు మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు జిల్లా కమిటిను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వీరబాబు, కోశాధికారి ఐ. వెంకటేశ్వరరెడ్డి, కల్లూరు మండల అధ్యక్షులు జూపూడి జయరాజు, ధర్నాసి కరుణాకర్‌రావు, వలసాల సూరి, ఇల్లూరి రవి, రామడగు హరి తదితరులు పాల్గొన్నారు.

## సండ్రను దొర అనడం పొంగులేటి అహంకారానికి నిదర్శనం

**కల్లూరు, జులై 24, ప్రభాతవార్త**

సత్తుపల్లిలో జరిగిన కాంగ్రెస్ సభలో మాజీ ఎంపి, కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యని ఉద్దేశించి కేసీఆర్‌కు మించిన దొర సండ్ర అని వ్యంగ్యంగా మాట్లాడటం, అసెంబ్లి గేటు తాకనీయనివ్వమని, ఇంటికి పంపడం ఖాయం అని అహంకార పూరితంగా మాట్లాడటాన్ని బీఆర్ఎస్ మండల ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు తీవ్రంగా ఖండించారు. పొంగులేటి ఎమ్మెల్యే సండ్రను కించపరిచే విధంగా వ్యక్తిగత దూషణలు చేయటం తగన్నారు. ఎస్సీ, ఎస్టీ నాయకులపై మీరు చూపించే దొరతనం, వివక్షకు చాలా సాక్ష్యాలు ఉన్నాయన్నారు. సత్తుపల్లిలో నిన్నటివరకు మీతో ఉన్న దళిత నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ మీ దొర తనం ముందు తట్టుకోలేక మిమ్మల్ని వదిలి బయటకు వచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. మొన్న జరిగిన కాంగ్రెస్ సభకు అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన ఎస్టీ గిరిజన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లును పిలవకుండా అవమానిస్తే మీరు గ్రూప్ రాజకీయాలు చేస్తూ, గిరిజనులను అవమానిస్తున్నారని తానే బహిరంగంగా విమర్శించింది నిజం కాదా అన్ని ప్రశ్నించారు. కేవలం ధన బలంతో రాజకీయలను శాసించాలనే మీ సిద్దాంతం దొరతనానికి అద్దం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉబ్బన వెంకటరత్నం, కొరకొప్పు ప్రసాద్, మేకల కృష్ణ, అజ్మీర జమలయ్య, నందిగాం ప్రసాద్, బొక్కా వెంకటేశ్వర్లు, సింగిశాల ప్రసాద్, ఖమ్మంపాటి పుల్లారావు, బానోత్ బాలు, గొల్లమందల ప్రసాద్, కొర్రా నరసింహారావు, కువ్వారపు విజయరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్, మోదుగు వీరయ్య, బొల్లెపోగు రవి, రామకృష్ణ, చాట్ల సునీల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, జూలై 24,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పురపాలకశాఖ మాత్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై కేక్ కట్ చేసి మంత్రి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయంలోని అధికారులకు, సిబ్బంది,నాయకులు, కార్యక్తలు మిఠాయిలు పంచారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పేయింటింగ్ ఆర్ట్, పెన్సిల్ ఆర్ట్ ఫోటోలను ఏర్పాటు చేయగా, పలువురు ఈ ఎగ్జిబిషన్ ఫోటోలు చూసి హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ సిబ్బందికి ఎమ్మెల్యే సండ్ర యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, డీసీసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మండల యూత్ అధ్యక్షులు పవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి,ఎ.విజయ నిర్మల కృష్ణారావు, అనీల్, రఘు, చాంద్‌పాషా, , రూతు కృష్టియాన మాధురి మధు తడికమళ్ల ప్రసాద్,, మేకల నర్సింహారావు పాల్గొన్నారు.

## కొత్తూరులో సోలార్ మోటార్ ప్రారంభం

**సత్తుపల్లి, జూలై 24,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొత్తూరు గ్రామ పంచాయతీలో సింగరేణి సంస్థ సేఫ్ నిధులతో సోలార్ పంప్ సెట్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం ప్రారంభించారు. పంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనం మరియు మెట్ట ఆంజనేయ స్వామి ఆలయం అవసరాల నిమిత్తం రూ. 3 లక్షల విలువైన సింగరేణి సంస్థ నిధులతో ఈ మోటర్‌ని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సింగరేణి జీఎం ఎం. షాలెం రాజు ఓసి పీవో వెంకటాచారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఉప సర్పంచ్ పురుషోత్తం,ఆంజనేయ స్వామి ఆలయం చైర్మన్ కాలినేని కాంతారావు, ఆ పార్టీ నాయకులు మల్లూరు అంకం రాజు, టిబిజికే నాయకులు చారి, రమణ, గోగినేని వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ సభ్యులు కౌసల్య, చెన్నయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసీలో సెక్యూరిటీ కార్యాలయాలు ప్రారంభించిన జీఎం

**సత్తుపల్లి, జూలై 24,ప్రభాతవార్త:**



సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్ కాస్టు మైన్‌లో సెక్యూరిటీ కార్యాలయంతో పాటు పలు కార్యాలయాలను కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు సోమవారం ప్రారంభించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ బొగ్గు వెలికి తీత మరియు రవాణాలో అగ్రగామిగా నిలిచిన కిష్టారం మరియు జేవీఆర్ ఓసీలలో కార్మిక, ఉద్యోగుల సౌకర్యార్థం కార్యాలయాల నిర్మాణం సంతోషంగా ఉందని, కార్మికులు తమ వసతులను వినియోగించుకుంటూ అధిక ఉత్పత్తులకు తోడ్పడాలని జీఎం సూచించారు. జీఎంగా షాలెం రాజు జేవీఆర్‌కు వచ్చిన సందదర్భంగా ప్రాజెక్టు అధికారి, సెక్యూరిటీ సిబ్బంది సన్మానించారు.ఈ కార్యమ్రంలో ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటా చారి, ప్రాజెక్టు ఇంజనీర్ లక్ష్మణమూర్తి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, జూనియర్ ఇన్స్‌ఫెక్టర్ సత్యనారాయణ, దేవదానం, జోషప్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## పంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**తల్లాడ, జులై 24, ప్రభాతవార్త**

గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తల్లాడ మండల ఇంఛార్జి మాదినేని రమేష్, సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, పులి వెంకట నర్సయ్య, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఫుల్ వీల్ ట్రాక్టర్లు రోడ్లపై నడిపితే చర్యలు తప్పవు

**తల్లాడ, జులై 24, ప్రభాతవార్త**



ఫుల్ వీల్ ట్రాక్టర్లు రోడ్లపై నడపరాదని ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి మండల పరిధిలోని ట్రాక్టర్ యజమానులకు, ట్రాక్టర్ డ్రైవర్లకు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున పొలాలకు వెళ్ళుటకు ఫుల్ వీల్స్ ట్రాక్టర్లతోటి అంతర్గత సిసి రోడ్లపై నడపటం వలన రోడ్లు మొత్తం దెబ్బ తింటున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఫుల్‌వీల్ ట్రాక్టర్లతో రోడ్ల మీద తిరుగుటకు అవకాశం లేదని, అలా కాదని తిరిగిన యెడల ఆ ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై కేస్ బుక్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ పేర్కొన్నారు.

## ప్రధాని మోడి దిష్టిబొమ్మ దగ్ధం

**తల్లాడ, జులై 24, ప్రభాతవార్త**

తల్లాడలో సోమవారం సిపిఎం శ్రేణులు, గ్రామ పంచాయితీ కార్మికులు ప్రధాని నరేంద్ర మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసి, నిరసన తెలిపారు. సిపిఎం మండలఇంఛార్జి మాదినేనిరమేష్ మాట్లాడుతూ మణిపూర్ ఘటన దేశాన్ని కలిచివేసినా కనీసం ప్రధానమంత్రి నోరు విప్పకపోవం బాధా కరం అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలపైన అత్యాచారాలు, హత్యలు, నగ్నంగా ఊరేగింపులపైన ప్రధాని వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో వెంటనే శాంతి నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాతా భాస్కరరావు,అయినాల రామలింగేశ్వర రావు, శీలం సత్యనారాయణరెడ్డి, షేక్ మస్తాన్, నల్లమోతు మోహన్‌రావు, పులి వెంకట నర్సయయ, చల్లా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## భారీ వర్షం కారణంగా అప్రమత్తంగా ఉండాలి

**కల్లూరు, జులై 24, ప్రభాతవార్త**

భారీ వర్షం కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ సూచించారు. నీటి వద్దకు వెళ్ళవద్దని, అత్యవసరమైతే తమకు సమాచారం అందించాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**పెనుబల్లి, జులై 24, ప్రభాతవార్త**

పెనుబల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, నీలాద్రి ఆలయ పాలక కమిటి చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, చెక్కిలాల లక్ష్మణరావు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి వంగా నిరంజన్ గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె. గౌస్, ముత్తం సత్యనారాయణ, చంద్రశేఖర్, మరకాల చంటి, వెంకి తదితరులు పాల్గొన్నారు.

## పివోడబ్ల్యూ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మలు దగ్ధం




*నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త:*
మణిపూర్ మారణకాండను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ పివోడబ్ల్యూ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై పిఎం నరేంద్రమోడి, మణిపూర్ సిఎం భీరేన్‌సింగ్‌ల దిష్టిబొమ్మలను వారు గద్దం చేసారు. అత్యాచారాలకు, మారణకాండకు కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, పివోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి జాన్సీలక్ష్మీ, ఇఫ్టూ పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, పివైఎల్ పాలేరు డివిజన్ కార్యదర్శి బి.శ్రీనివాసరావు, నాయకులు స్టీఫెన్, ఏసుమణి, కమలమ్మ, ఉప్పమ్మ, గాదె నర్సింహరావు, వీరబాబు, స్వాతి, తిరుపతమ్మ, ఉపేంద్ర, నవనీత, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఖర్చులు తగ్గించుకుని దిగుబడులు పెంచుకోండి



*నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త:*
ఎరువుల ఖర్చులు తగ్గించుకుని దిగుబడులు పెంచుకునే విధంగా రైతులు వ్యవసాయం సాగు చేయాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. సోమవారం గువ్వలగూడెం గ్రామం నందు వరి పొలాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ నారుమడులలో రైతులు తప్పకుండా పచ్చిరొట్ట ఎరువులైన జీలుగు, పెసర వేసుకుని 50శాతం పూత దశలో ఉన్నపప్పుడు పొలంలో కలియదున్నాలని ఆయన చెప్పారు. రైతులకు ఆయన పలు సూచనలు, సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో కే.అరుణ, ఏఇవోలు, రైతులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



*నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త:*
గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. గత 19 రోజులుగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు రిలే నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల శిభిరాన్ని, గత 27 రోజులుగా నిరవధిక దీక్షలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌ల శిభిరాన్ని సోమవారం మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నాయకుల బృందం సందర్శించి తమ మద్దతును సంఘీభావంను తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులు,ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. అనంతరం శిభిరంల వద్ద నుంచి భారీ ప్రదర్శనగా స్దానిక మండల పరిషత్ కార్యాలయం వరకు వారు వెళ్ళి మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావుకు వినతిపత్రాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, రచ్చ నర్సింహరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, దేగల వెంకటేశ్వరరావు, కేవి చారీ, మంకెనపల్లి నర్సింహరావు, కూచిపూడి శ్రీదేవి, రావెళ్ళ అజయ్‌కుమార్, బొడ్డు ఆంజనేయులు, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదినోత్సవం వేడుకలు



*నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త:*
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, రాష్ట్ర పురపాలక, ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డేకేక్‌ను నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య కట్‌చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, స్దానిక ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జునరావు, కొండా కనకప్రసాదు, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహరావు, కుక్కల సామేలు పాల్గొన్నారు.

## హాస్పిటల్ సమస్యల పై సిపిఎం ఆందోళన



*నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ నందు నెలకొన్న సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో ఆపార్టీ శ్రేణులు సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. తొలుత స్దానిక రావెళ్ళ భవన్ నుంచి వారు ప్రభుత్వ హాస్పిటల్ వరకు ప్రదర్శనగా బయలుదేరి హాస్పిటల్ వద్దకు చేరుకుని నినాదాలు చేస్తూ ఆంధోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ నందునెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. పిహెచ్‌సిగా ఉన్న హాస్పిటల్‌ను సిహెచ్‌సిగా అప్‌గ్రేడ్ చేసి ఏళ్ళు గడుస్తున్నా నేటికి సామర్ధ్యానికి సరిపడా వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించకపోవడం బాధాకరమని వారు అన్నారు. పిహెచ్‌సిని అప్‌గ్రేడ్‌గా చేసినందున ఇక్కడ ఉన్న పిహెచ్‌సిని రద్దు చేసే యోచనను ప్రభుత్వం విరమించుకుని చెరువుమాధారంకు తరలించాలని, స్దానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించాలని వారు డిమాండ్ చేసారు. హాస్పిటల్ సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆంధోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, కేవి చారీ, కూచిపూడి శ్రీదేవి, కొల్లూరి సుధారాణి, తెల్లమేకల శేషుబాబు, మంకెనపల్లి నర్సింహరావు, రావెళ్ళ అజయ్‌కుమార్, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉరితాళ్ళతో నిరసన వ్యక్తం చేస్తున్న జిపి కార్మికులు

*నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త:*
తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు నేలకొండపల్లిలోని పిఎస్సార్ సెంటర్ నందు చేస్తున్న రిలే నిరవధిక దీక్ష సోమవారం నాటికి 19వ రోజుకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వంతో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర స్దాయిలో చేపట్టిన చర్చలు విఫలమైనాయన్న సమాచారంతో గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక ధీక్ష శిభిరం వద్దనే ఉరితాళ్ళు మెడలకు తగిలించుకుని నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిద గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి కేసీఆర్‌కి రుణపడి ఉంటాం: వీఆర్ఏలు



*తిరుమలాయపాలెం, జూలై 24, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పే స్కేల్‌తో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ విద్య అర్హతను బట్టి వివిధ ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి తహశీల్దార్ కార్యాలయం ఎదుట క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

వీఆర్ఏల మండల అధ్యక్షులు మెంటం శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, వీఆర్ఏల చిరకాల కోరికను నెరవేర్చారని మా చీకటి బతుకులు చాలీచాలని జీతాలతో కుటుంబాలను సాదుకుంటున్న సందర్భంలో ఆయన పెద్దమనిషితో పేస్కేల్‌తో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు జీవితాంతం ముఖ్యమంత్రి కేసీఆర్‌కి రుణపడి ఉంటామని వారు ఇచ్చిన అవకాశాన్ని సమగ్రవంతంగా విధులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె పాషా, శ్రీను, సుదర్శన్, మాధవరావు, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరులో బీఆర్ఎస్ పొత్తుతో సీపీఎం పోటీ ఖాయం




*తిరుమలాయపాలెం, జూలై 24, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ బీఆర్ఎస్‌తో కమ్యూనిస్టులు పొత్తు ఖాయమైనట్లు సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్ సోమవారం తెలిపారు. పాలేరు అసెంబ్లీ స్దానానికి బీఆర్ఎస్ పొత్తుతో సీపీఎం పార్టీ పోటీ చేయబోతుందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్జి బండి రమేష్ తెలిపారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... పాలేరు నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ బీఆర్ఎస్‌తో కలిసి పని చేస్తున్నామని పాలేరులో బీఆర్ఎస్ మద్దతు సీపీఎం పార్టీ పోటీ చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సీపీఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయాలని ఆయన సూచించారు. కొంత మంది జీర్ణించుకోలేని నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు... తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారని వీటని ఎవ్వరు నమోదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సీనియర్ నాయకులు రావుల వెంకట్రామిరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు వెంకట్రావు, మండల కమిటీ సభ్యులు పప్పుల ప్రసాద్, ఉపేందర్‌రెడ్డి, సైదులు, ఇప్పల పుష్పవతి, మద్దిల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, కేవీపీఎస్ మండల కార్యదర్శి నాగడ సురేష్, సోషల్ మీడియా కన్వీనర్ పెట్ల పాపారావు, ఎడ్ల ముత్తయ్య, దొండేటి నిర్మలరావు, రమణ, బోయిన రవి, వివిధ గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దండం పెడతాం... దయ చూపండి..

**3వ విడత అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయండి**
**సీఎం ఇచ్చిన ఇండ్ల స్థలాల హామీని వేగవంతం చేయండి**
**టీయుడబ్ల్యుజె (టీజెఎఫ్) ఆధ్వర్యంలో కలెక్టర్ వినతి**




**ఖమ్మం, జూలై 24, ప్రభాతవార్త :** తక్షణమే అక్రిడిటేషన్ కమిటిని సమావేశ పరచి జిల్లాలో 3వ విడత అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరుతూ టీయుడబ్ల్యుజె (టీజేఎఫ్) ఆధ్వర్యంలో కలెక్టర్ విపి గౌతమ్‌కు వినతిపత్రం సమర్పించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి నేతృత్వంలో సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్ విపి గౌతమ్‌ను కలిశారు. ఈ సందర్బంగా ఆదినారాయణ మాట్లాడుతూ... జిల్లాలో గడిచిన కొన్నేళ్ళుగా వివిధ పత్రికలు, చానల్స్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులకు పూర్తి స్ధాయిలో అక్రిడిటేషన్‌లు అందలేదని వివరించారు. ఇప్పటికే 2వ విడతలుగా అక్రిడిటేషన్ కమిటీని సమావేశపరచి కార్డులు మంజూరు చేశారని గుర్తు చేశారు. 3వ విడత అక్రిడిటేషన్ కమిటీని తక్షణమే సమావేశపరచి అక్రిడిటేషన్ అందాల్సిన అర్హులైన విలేకరులందరికి కార్డులు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడిటేషన్ రాని జర్నలిస్టుల ందరూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందినవారేనని, వారి దాయనీయతను దృష్టిలో ఉంచుకుని 3వ విడత అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్ ఎదుట చేతులు జోడించి వేడుకున్నారు. అలాగే జనవరి నెల 18వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఇండ్ల స్థలాలు పంపిణీ హామీ ఇంతవరకు నెరవేరలేదని చెప్పారు. 6నెలలు గడిచిపోయినా జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు నేటి వరకు ఇండ్ల స్ధలాలు అందలేదన్నారు. ఈ అంశంపై ప్రత్యేకంగా శ్రద్ద తీసుకుని ఇండ్ల స్ధలాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు వనం నాగయ్య, సహాయ కార్యదర్శి ఎస్‌కె జానీపాషా, జిల్లా నాయకులు కాపర్తి నరేంద్ర, అమరవరపు కోటేశ్వరరావు, మోహన్, రాజేంద్రప్రసాద్, అవోక్, సతీష్, కంచర్ల నవీన్ బాబు, ముత్యాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కే.తారక రామారావు జన్మదిన వేడుకలను లకారం ట్యాంకు బండ్‌పై ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఏఎంసీ ఛైర్మన్ దోరెపల్లి శ్వేత, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు పాల్గొని కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సరిపూడి రమాదేవి, సతీష్, చిరుమామిళ్ళ లక్ష్మీనాగేశ్వరరావు, కూరాకుల వలరాజు, ఆళ్ల నిరీష అంజిరెడ్డి, వల్లభనేని రామారావు, కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వరరావు, జోగల కిషోర్, తమ్మిశెట్టి వెంకటనారాయణ, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలను వాట్సాప్ ద్వారా పంపించాలి



**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా**

**కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:** ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలను వాట్సాప్ ద్వారా పంపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా అన్నారు. ఇంటింటా ఇన్నోవేషన్‌లో వినూత్న ఆవిష్కరణలు ధరఖాస్తులు చేసే ప్రక్రియపై సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణల్లో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లుగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు ఆవిష్కరణల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు తదితర అంశాలు ధరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న వారు ఔత్సాహికులు 9100678543 నంబర్‌కు వాట్సాప్ ద్వారా వృత్తి, ఊరి పేరు, జిల్లా పేరుతో వివరాలను పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, మధుసూధన్‌రాజు, పరిశ్రమల శాఖ జీఎం సీతారాం, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల



**కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా సోమవారం ఐడీవోసీలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ ప్రజావాణిలో మొదటి పిటీషన్ దివ్యాంగుల నుంచి తీసుకున్నారు. దివ్యాంగుల వద్దకే స్వయంగా వెళ్లి కలెక్టర్ ధరఖాస్తు తీసుకున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. దివ్యాంగుల పట్ల తనకున్న కన్సర్న్ దీనితో కలెక్టర్ చాటుకున్నట్లైందన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ హాజరవ్వాలని, ప్రజావాణికి పెద్ద ఎత్తున ప్రజలు తమ ఫిర్యాదులతో తరలి వచ్చారు. కలెక్టర్ వెంట వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తగిన ఆదేశాలు జారీ చేస్తూ సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మధుసూధన్ రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాల భూమికి రైతుబంధు

**లేని భూమికి పట్టా మంజూరు**
**అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట..?**
**50సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న రైతుకు తీవ్ర అన్యాయం**
**విలేకరుల సమావేశంలో డాక్యాతండా బాధితులు**

**ఖమ్మం, జూలై 24, ప్రభాతవార్త :** ఖమ్మం రూరల్ మండలం తీర్దాల రెవిన్యూ డాక్యాతండా గ్రామ సర్వే నెంబర్ 830లో ప్రభుత్వ పాఠశాల భవనాన్ని 5సంవత్సరాల క్రితం నిర్మించిందని, అదే విధంగా సర్వే నెంబర్ 825లో దేవాదాయశాఖకు చెందిన 4.16ఎకరముల భూమి ఉందని, ఈ భూమిపై మంగళగూడెంకు చెందిన పెంట్యాల శ్రీనివాసరావు, దామ శ్రీలతలు భూ ఆక్రమణ చేసి కోళ్ళఫారం నిర్మించి రైతులకు చెందాల్సిన రైతుబంధు డబ్బులను కాజేస్తున్నారని భూక్యా హరిలాల్, మాలోత్ మల్సూర్, మాలోత్ వీరన్న, భూక్యా శ్రీనులు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... మాలోత్ మాల్సూర్ అనే రైతు 830సర్వే నెంబర్‌లో ఉన్న 10.28ఎకరాల భూమిలో తనకున్న 3ఎకరాల భూమిని గత 50ఏళ్ళుగా సాగు చేసుకుంటున్నాడని, ఇట్టి భూమిని కూడా పెంట్యాల శ్రీనివాసరావు పేరుతో అక్రమంగా భూ బదలాయింపు చేసుకొని రైతుబంధు పొందుతున్నాడని ఆరోపించారు. అదే విధంగా సర్వే నెంబర్ 825లో 15.20ఎకరాల భూమిలో 4.16 ఎకరాల దేవాదాయ శాఖకు చెందిన భూమి ఉందని అట్టి భూమిని కూడా పెంట్యాల ప్రసాద్, పెంట్యాల హనుమంతరావుల పేర్ల మీదకు భూ బదలాయింపు చేసుకొని అక్రమంగా రైతుబందు పొందుతున్నారని ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు పూర్తి స్ధాయి విచారణ చేసి 830సర్వే నెంబర్‌ను బ్లాక్ చేయాలని విజ్ఞప్తి చేశారు. గత 50ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని ఇప్పించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అదే విధంగా అక్రమంగా అడ్డదారిలో ప్రభుత్వం పాఠశాల దేవాదాయ శాఖలకు చెందిన భూములను తమ పేర్లతో భూ బదలాయింపు చేసి రైతుబంధు పొందుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాలోతు రాములు, మాలోతు శ్రీను పాల్గొన్నారు.

## బోర్డు కార్మిక చట్టాల ఏర్పాటుకై ఉద్యమించండి

**-హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ర్రాష ఉపాధ్యక్షులు రామయ్య**



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సుమారు 5లక్షల మంది హమాలీలు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారని, వారికి ఎలాంటి సామాజిక బాధ్యత లేని స్థితిలో కార్మికులు కొట్టు మిట్టాడుతున్నారని శ్రమ పట్ల మాకు ఆకలి కేకలతో అలమటిస్తున్నా కనీసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) అనుబంధం రాష్ట్ర ఉపాధ్యక్షులు జీ.రామయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఆ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. 29వ చట్టాన్ని గంగపాలు చేసి పారిశ్రామికవేత్తలకు సరిపడే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లు రూపొందించి మోడీ ఆ కోడ్‌లను అనుకూలంగా రూల్స్ రూపొందించిన కేసిఆర్ ఇద్దరూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రూల్స్ రూపొందిస్తున్నారు తప్ప కార్మికుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని వారు విమర్శించారు. కార్మికులకు రక్షణ చట్టాలు కల్పించాలని ఆగష్టు 4వ తేదీన హైద్రాబాద్‌లో కార్మిక గర్జన జరుగుతుందని, కావున హమాలీ కార్మికులందరూ తమ హక్కుల సాదనకై జరిగే మహాఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హమాలీ అండ్ మిల్లు వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్, జిల్లా నాయకులు కే.తిరుపతయ్య, శోభన్, నాగరాజు, తిరుపతయ్య, సతీష్, నాగుల్‌మీరా, శ్రీను, రామరాజు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.